

2లో

ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన

## మహా నాయకుడు శ్రీపాదరావు..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 03, మార్చి 2026 | 16 పేజీలు




# మహిళా భద్రతకు సమగ్ర కార్యాచరణ

2లో

## కొత్త పథకాల రూపకల్పనకు మంత్రి సీతక్క శ్రీకారం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం సమగ్ర కార్యాచరణ చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం పలు కీలక శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన విస్తృత సమీక్షా సమావేశంలో మహిళా భద్రత బలోపేతంపై చర్చించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ విద్యాసంస్థలు, హాస్టళ్లు, కార్యాలయాలు, రాత్రివేళల ప్రయాణాలు, డిజిటల్ వేదికలు, అసంఘటిత రంగాల్లో ఇంకా లోపాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

2లో

లొంగిపోయిన మావోయిస్టు

## అగ్రనేత ముప్పిడి సాంబయ్య



కాజీపేట్ ప్రభాత వార్త
హనుమకొండ జిల్లా కాజీపేట మండలం తరాలపల్లికి చెందిన ముప్పిడి సాంబయ్య అలియాస్ వికాస్ ఛత్తీస్ గడ్ పోలీసుల ముందు, లొంగిపోయారు. ఆయనతో పాటు మరో 15 మంది మావోయిస్టులు కూడా ఆయుధాలతో జనజీవన స్రవంతిలోకి వచ్చారు. వికాస్ ప్రస్తుతం ఒడిశా రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో పనిచేసిన సాంబయ్య, వికాస్, జంగ్ దాదా పేర్లతో కూడా పనిచేసి పాపులర్ అయ్యారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో జిల్లా కమిటీ సభ్యుడు, కార్యదర్శిగా పనిచేసినప్పుడు సుదర్శన్, వికాస్ పేర్లతో వ్యవహరించారు.



2లో

కోటంచ నరసింహుడు

## కొంగుబంగారం

కోటి వరాల క్షేత్రంగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం.. నేటి నుంచి జాతర ప్రారంభం

దేవాలయ పునర్నిర్మాణంతో నూతన శోభ

ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ

మంగళవారం చంద్రగ్రహణంతో జాతరకు బ్రేక్

**రేగొండ మార్చి 02 ప్రభాతవార్త :** భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా, ఇలవేల్పు దైవంగా విరాజిల్లుతున్నాడు కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. నిష్ఠతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చడం స్వామి వారి ప్రత్యేకత. ప్రతి ఏటా పాల్గొన శుద్ధ దశమిన బ్రహ్మోత్సవాలు ఇక్కడ అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇప్పటికే బ్రహ్మోత్సవాలు ప్రారంభమై నాలుగు రోజులు పూర్తయ్యాయి.



2లో

పాలిటెక్నిక్ ప్లాటినం

## జూబ్లీ వేడుకలలో పాల్గొనండి

ఇ.వి శ్రీనివాసరావు

ప్రభాతవార్త, సుబేదారి :వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు.

# కోటంచ నరసింహుడు కొంగుబంగారం

## కోటి వరాల క్షేత్రంగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం

### నేటి నుంచి జాతర ప్రారంభం
### దేవాలయ పునర్నిర్మాణంతో నూతన శోభ
### ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ
### మంగళవారం చంద్రగ్రహణంతో జాతరకు బ్రేక్



రేగొండ మార్చి 02 ప్రభాతవార్త : భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా, ఇలవేల్పు దైవంగా విరాజిల్లుతున్నాడు కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. నిష్ఠతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చడం స్వామి వారి ప్రత్యేకత. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ దశమిన బ్రహ్మోత్సవాలు ఇక్కడ అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇప్పటికే బ్రహ్మోత్సవాలు ప్రారంభమై నాలుగు రోజులు పూర్తయ్యాయి. స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. నేడు హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర అత్యంత వైభవంగా జరగనుంది. కొడవటంచ క్షేత్రం భక్త జనం పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతుంది. మానసిక రుగ్మతలను పారద్రోలుతో కోరి మొక్కిన వారి కష్టాలు తీర్చుతుండడంతో రోజురోజుకు భక్తుల తాకిడి కొడవటంచలో పెరుగుతుంది.

### పునర్నిర్మాణంతో ఆలయానికి నూతన శోభ

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో కొడవటంచ ఆలయాన్ని అభివృద్ధి చేసి నూతన శోభను తీసుకువచ్చారు. 12 కోట్ల 15 లక్షల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేశారు. ఆలయం చుట్టూ నూతన అంగులతో కళ్యాణ మండపం, షాపింగ్ మాల్స్, అతిథి గృహాలు నిర్మించడంతో కొత్త వైభవం సంతరించుకుంది.

తెలంగాణలో కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మరో యాదాద్రి లా తీర్చిదిద్దారు. దీంతో ఈ ఏడాది జరిగే జాతరకు భక్తుల రాక పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది.

### రహదారుల అభివృద్ధి

కొడవటంచ జాతరకు వచ్చే రహదారులన్నీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారు. బుద్ధారం నుండి బాగిర్తి పేట ఆర్చి మీదుగా గూడపల్లి కొడవటం వరకు రెండు లైన్ల రోడ్డును పూర్తి చేశారు. చల్లగరిగానుండి కొడవటంచ వరకు బీటీ రోడ్డు వేశారు. కొడవటంచ ఆలయం చుట్టూ, పురవీధులు సీసీతో నిర్మించారు. సుమారు 85 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు తెలిపారు.

### మంగళవారం చంద్రగ్రహణంతో జాతరకు బ్రేక్

నేడు ప్రారంభమయ్యే జాతరకు చంద్రగ్రహణం అడ్డుపడుతుంది. ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఆలయం తెరిచి ఉంటుందని ఆలయ అర్చకులు చెప్పున్నారు. హోలీ పర్వదినం రోజున నిర్వహించే కార్యక్రమాలన్నీ నాలుగో తారీఖు రోజున ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. పెద్ద రథోత్సవం నాలుగో తారీఖు సాయంత్రం ఉంటుందని అన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయాన్ని మూసివేస్తామని తిరిగి నాలుగో తారీఖు తెల్లవారుజామున ఒంటిగంటకు తీస్తామని అర్చకులు తెలిపారు.

### నేటి నుంచి మూడు రోజులు జాతర

నేటి నుంచి మూడు రోజుల వరకు జాతర అంగరంగ వైభవంగా జరగనుంది. మంగళవారం హోలీ పండుగ రోజున చంద్రగ్రహణం ఉన్నందున ఉదయం 7 గంటలకు నిత్య విధి హోమ బలిహరణములు, పూర్ణహుతి, నైవేద్యం కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అనంతరం 9 గంటలకు ఆలయం మూసి వేయబడుతుంది. నాలుగు తేదీ బుధవారం రోజున బోనములు జాతర, సాయంత్రం ఏడు గంటలకు పెద్ద రథోత్సవం, స్వామివారి అమ్మవార్ల గజవాహనము కుల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. ఐదవ తేదీ గురువారం రోజున ఉదయం ఎనిమిది గంటల చక్రస్నానము, రాత్రి 9 గంటలకు పుష్ప యాగము కార్యక్రమం నిర్వహించడంతో జాతర ముగుస్తుంది.

### ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు తెలిపారు. క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తాగునీటి వసతిని కల్పించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసేందుకు ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దుమ్ము లేవకుండా గ్రామపంచాయతీల ట్రాక్టర్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ సంపత్ రావు తెలిపారు.

# ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన మహా నాయకుడు శ్రీపాదరావు..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### కలెక్టరేట్‌లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఎంతో ప్రధానమని ఆయన తెలిపారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశయాల ను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలలో పాల్గొనండి

### ఇ.వి శ్రీనివాసరావు

ప్రభాతవార్త, సుబేదారి :వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజపాయి ని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. చారిత్రక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్లో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈ మహోత్సవానికి హాజరవుతున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణం కొరకు రూ. 28 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కావున మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకలలో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్ ని సంఘం నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, యం. ప్రకాశ్, యం. భిక్షపతి, యం. శ్రీనివాసులు, యం. మల్లారెడ్డి, జి. సురేందర్, డి. సాయిరాజ్, ఏ. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా భద్రతకు సమగ్ర కార్యాచరణ మంత్రి సీతక్క

### సచివాలయంలో కొత్త పథకాల రూపకల్పనకు శ్రీకారం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం సమగ్ర కార్యాచరణ చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం పలు కీలక శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన విస్తృత సమీక్షా సమావేశంలో మహిళా భద్రత బలోపేతంపై చర్చించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ విద్యాసంస్థలు, హాస్టళ్లు, కార్యాలయాలు, రాత్రివేళల ప్రయాణాలు, డిజిటల్ వేదికలు, అసంఘటిత రంగాల్లో ఇంకా లోపాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాటిని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. మహిళా భద్రతను కేవలం చట్టపరమైన అంశంగా కాకుండా మౌలిక వసతులు, సాంకేతికత, అవగాహన, పర్యవేక్షణ సమన్వయంతో అమలు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థల్లో అంతర్గత ఫిర్యాదు కమిటీలకు తప్పనిసరి ఆడిట్ విధానం అమలు చేయాలని సూచించారు. రాత్రి 8 గంటల తర్వాత మహిళా ఉద్యోగులకు జీపీఎస్ అనుసంధానిత సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. అసంఘటిత రంగ మహిళలకు ప్రత్యేక నమోదు, గుర్తింపు కార్డులు, ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రజా రవాణాలో సీసీటీవీ పర్యవేక్షణ బలోపేతంతో పాటు పీక్ అవర్స్‌లో భద్రతా ఆడిట్లు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై వేగంగా స్పందించి బాధితులకు కౌన్సెలింగ్ అందించాలన్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగ మహిళల రక్షణకు ప్రత్యేక విధానాలు రూపొందించాలని ఆదేశించారు. గృహహింస బాధిత మహిళలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రుణాలు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఆశ్రయ గృహాలు, హాస్టళ్లలో డిజిటల్ పర్యవేక్షణ విధానం అమలు చేయాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి పలు శాఖల సమన్వయంతో రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్స్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రైవేటు రంగ మహిళలకు మెటర్నిటీ బెనిఫిట్స్ చట్టపరమైన రక్షణతో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల కోసం ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మించాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా మహిళల కోసం కొత్త సంక్షేమ పథకాలను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదంతో త్వరలో అమలు చేస్తామని మంత్రి వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి యూనిఫాం చీరల డిజైన్ల ను పరిశీలించి మార్పులు సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు.

# లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత ముప్పిడి సాంబయ్య

కాజీపేట్ మార్చి02(ప్రభాత వార్త) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం తరాలపల్లికి చెందిన ముప్పిడి. సాంబయ్య అలియాస్ వికాస్ ఛత్తీస్ గఢ్ పోలీసుల ముందు, లొంగిపోయారు. ఆయనతో పాటు మరో 15 మంది మావోయిస్టులు కూడా ఆయుధాలతో జనజీవన స్రవంతిలోకి వచ్చారు. వికాస్ ప్రస్తుతం ఒడిశా రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో పనిచేసిన సాంబయ్య, వికాస్, జంగ్ దాదా పేర్లతో కూడా పనిచేసి పాపులర్ అయ్యారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో జిల్లా కమిటీ సభ్యుడు, కార్యదర్శిగా పనిచేసి నప్పుడు సుదర్శన్, వికాస్ పేర్లతో వ్యవహరించారు. ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో జంగ్ దాదాగా ఆదివాసీ గిరిజనులతో మమేకమయ్యారు. సాహిత్యంలో అనేక రచనలు చేశారు. సాంబయ్య తల్లిదండ్రులు రామస్వామి, భద్రమ్మ ప్రస్తుతం భద్రమ్మ ఉంది. సాంబయ్యకు ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉండగా ఒక సోదరుడు సదానందం ప్రభుత్వ టీచర్. ఛత్తీస్గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత, అనుచరులు, కాజీపేట మండలం తరాలపల్లికి చెందిన ముప్పిడి. సాంబయ్య, పులి. అంజన్న స్ఫూర్తితో 42 ఏళ్ల క్రితం ఉద్యమ బాట, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒడిశాలో సాంబయ్య పనిచేశారు.

# నక్కలగుట్ట నర్సింహాస్వామి జాతరకు ఏర్పాట్లు పూర్తి

## -హోళి పర్వదినం
## సందర్భంగా వైభవంగా జాతర



చెన్నారావుపేట,మార్చి 2,ప్రభాతవార్త

మండలంలోని పదహారు చింతల్‌తండా గ్రామంలోని నక్కల్‌గుట్టలో శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి జాతరకు ఏర్పాట్లను పూర్తి చేశారు.ప్రతీ సంవత్సరం హోలి పర్వదినాన్ని పురష్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతర అంగరంగ వైభవంగా జరుగనుంది,గ్రామంలో 1993లో శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి నక్కలగుట్టలోని మారుమూల గిరిజన ప్రాంతంలో వెలిసిన స్వామి జాతరకు 1999 నుంచి ముమ్మర ఏర్పాటు చేస్తున్నారు.2002లో స్వామి వారి కోసం ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతీ సంవత్సరం నెక్కొండ,గూడూరు,ఖానాపురం,సంగెం,నర్సంపేట మండలాలతో పాటు పలు మండలాలకు చెందిన భక్తులు విశేషంగా వస్తుంటారు.నెక్కొండ,గూడూరు ప్రధాన రహదారికి పక్కనే ఉన్న ఆలయంనకు ఆహ్లాదం కోసం భక్తులు దైవ దర్శనం కోసం విశేషంగా వస్తుంటారు.ఆలయం ముందు పంచాముఖి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.మార్చి 3(నేడు) హోలి పండుగ సందర్భంగా రాత్రంతా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.జాతన సందర్భంగా రాత్రంతా ఎడ్ల బండ్ల ప్రదర్శన జరుగుతుంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు,విద్యుత్ దీపాలు,గుట్ట చుట్టూ ఎండ్ల బండ్లు తిరగడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ బానోతు విక్రమ్ తెలిపారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపారు.

-జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశాం...

బానోతు విక్రమ్-సర్పంచ్,పదహారు చింతల్‌తండా

జాతరకు వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేశాం.రాత్రంతా జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాం,జాతరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కానున్నారు.భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీరు,విద్యుత్ సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు.రెండు రోజుల పాటు జాతరకు నిర్వహిస్తామన్నారు.చుట్టూ ప్రక్కలా గ్రామల ప్రజలు జాతరను విజయవంతం చేయడానికి సహకరించాలి.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు.

## అభివృద్ధిలో వార్డు సభ్యులు ఎంతో కీలకం



చెన్నారావుపేట,మార్చి 2,ప్రభాతవార్త

ప్రజల చేత ఎన్నుకోబడిన వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధిలో ఎంతో కీలకమని ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ అన్నారు.చెన్నరావు పేటమండలంలో 10 గ్రామాల వార్డు సభ్యులకు మొదటి విడత 5రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక రైతు వేదికలో సోమవారం ప్రారంభమైంది.ఈ సందర్భం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా విధులను బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టం పైన శిక్షణ ఇస్తున్నామన్నారు. దీని ద్వారా గ్రామాభివృద్ధిలో పాలకవర్గ సభ్యుల సంపూర్ణ భాగస్వామ్యం సాధ్యమవుతుందన్నారు సమర్థవంతంగా పనిచేస్తేనే ప్రజలు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.అలాగే ఎంపీఓ రామ్ మోహన్ వారిని ఉద్దేశించి మాట్లాడారు మాస్టర్ ట్రైనర్లుగా గోడిశాల వికాస్ గౌడ్, బాదావత్ నిట్టు,ఎండిహుస్సేన్, సుధాకర్‌లు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఐదుగురు మిర్చి పంట దొంగలు అరెస్ట్

రేగొండ మార్చి 02 ప్రభాతవార్త :

మిర్చి పంట దొంగిలించిన ఐదుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రేగొండ ఎస్సై రాజేష్ తెలిపారు. సోమవారం ఎస్సై రాజేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని రంగయ్యపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన టాటా ఏసీ, ఒక ద్విచక్ర వాహనంపై వచ్చిన ఐదుగురు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించినట్లు ఎస్సై పేర్కొన్నారు. రాత్రి వేళలో మిర్చి పంటను దొంగిలిస్తున్నట్లుగా విచారణ తేలినట్టు ఎస్సై తెలిపారు. చిట్యాల మండలానికి చెందిన అజ్మీర రాజేష్, సనావత్ రాజు, భూక్య చరణ్, నునావత్ తిరుపతి, భూక్య కళ్యాణ్ లు రేగొండ మండలంలోని గూడపల్లి, బాగిర్తి పేట, రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి శివారులో ఆరబోసిన మిర్చి పంటను దొంగిలించి అమ్ముకున్నట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న రూ. 51 వెయ్యి నగదు, టాటా ఏసీ, ద్విచక్ర వాహనం, నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఐదుగురు దొంగలను అరెస్టు చేసి రిమైండర్ తరలించినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. రైతులు రాత్రి వేళల్లో పంటలను కాపాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రాజేష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం



దుగ్గొండి,మార్చి 2,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైధ్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి,షుగర్,రక్తపూత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం,రావాణా సౌకర్యం,మందులు అందిస్తుందన్నారు.పుట్టిన పసిపాపకు గంట లోపు మురిపాలు పట్టించాలన్నారు.గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు.ఈ వేసవిలో ప్రజలు బయటకు వెళ్లేముందు తలపాగా చుట్టుకోని వెళ్లాలన్నారు.బయటకు వెళ్లి ఇంటికి రాగానే చల్లటి నీళ్ల త్రాగవద్దన్నారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్,సిహెచ్‌ఓ సలోమి, హెచ్‌ఈఓ సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, ఎల్‌టి స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మీ, ఏఎన్‌ఎంలు సరస్వతి, కోమల,భుజ్జమ్మ, విజయలక్ష్మీ, ప్రభావతి, సునీత, రజిత, సరిత, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, ఆశాకార్యకర్తలు నిర్మల,శ్రీదేవి, సునీత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

దుగ్గొండి,మార్చి 2,ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 19992000 మిత్రుడు చుక్క కోటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కోటికి భార్య,కూతురు ఉన్నారు.కోటిది నిరుపేద కుటుంబం కావడంతో మిత్రుని కుటుంబానికి అండగా ఉండాలని తోటి పదవ తరగతి మిత్రులందరికీ వచ్చి చందాల రూపంలో వేసుకొని 40 వేల రూపాయలు కోటి కూతురు అన్విత పేరు మీద గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. అనంతరం బాండ్ ను సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అశోక్, తెప్పశంకర్,పాలడుగుల దేవరాజు,మేక చందర్,చౌడారపు సుమన్,రొట్టె రాజేందర్,పొన్నం రాంబాబు,రవితో పాటు పలువురు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## పోలీస్ స్టేషన్‌కు చేరిన పదవ తరగతి ప్రశ్న పత్రంలు
## -చీఫ్ సూపర్డెంట్‌లు యాకుబ్ రెడ్డి రామచందర్



చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం లోని పోలీస్ స్టేషన్ కు పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్న పత్రం లు సెట్ 1 పేపర్లు చేరినవి.ఈ సెట్ 1 పేపర్లు ను రూట్ ఆఫీసర్లు మరియు చీఫ్ సూపర్డెంట్ లు డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు ,పోలీస్ సిబ్బంది,ఎస్కార్ట్ సిబ్బంది ఆధ్వర్యం లో పోలీస్ స్టేషన్ లోనీ స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. .ఈ కార్యక్రమం లో ఎస్ ఐ.రాజేష్ రెడ్డి,ఏ.ఎస్. ఐ.లక్ష్మణా మూర్తి , రూట్ ఆఫీసర్లు కొర్ర సారయ్య, చరణ్ సింగ్,చీఫ్ సూపర్డెంట్ లు యాకుబ్ రెడ్డి,రామచందర్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లు కిషోర్ ,అశోక్,చెన్నారావుపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ఉపాధ్యాయులు రవి,సంతోష్. సీఆర్పీ సంపత్,ఆఫీసు సిబ్బంది గుల్లపెల్లి రాజశేఖర్ మరియు పోలీస్ సిబ్బంది,ఎస్కార్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటాపురం గ్రామ 9వ వార్డ్ మెంబెర్



నెక్కొండ,మార్చి 2,ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమలకు ఆకర్శితులై నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో మేము సైతం అని కాంగ్రెస్ పార్టీలో నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామ 9వ వార్డ్ మెంబెర్ భూక్యా బుజ్జి బిచ్చనాయక్ చేరారు.కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ కవిత అఖిల్,మాజీ సర్పంచ్‌లు వంగాల బాబు, హటియ నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

నర్సంపేట,మార్చి 2,ప్రభాతవార్త



నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం బాధ్యులు రైతు సోదరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చిలువేరు కొమ్మలు,చిలువేరు కొమురయ్య,వరంగంటి సారంగం,రాదరపు రాజు,రుద్రరపు శివ, ఓదెల చెంద్రయ్య, రాదరపు చిన్నరాజు, చిలువేరు చిన్నరాజు, చిలువేరు వెంకటేశ్వర్లు,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, పోగుల శ్రీనివాస్,కండికొండ శ్రీధర్,నిమ్మల శ్రీను తోపాటు కుమ్మర సంఘం నుండి 60 కుటుంబాలు, రైతు సంఘం నాయకులు 30 కుటుంబాలకు ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో కుమ్మరి సంఘం నాయకులు, రైతులు నాయకులు కుమ్మరి సంఘం కమిటీ హాల్ భవనంతో పాటు వట్టే వాగుపై లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరగా స్పందించిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తప్పక ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.




# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు

**పలిమెల మండల కేంద్రంలో**

**నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**పలిమెల, మార్చి 02, ప్రభాత వార్త :**

మహామనీషి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు గారి 89వ జయంతి వేడుకలు పలిమెల మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**నివాళులర్పించిన నేతలు......**

కార్యక్రమంలో భాగంగా శ్రీపాద రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి గారితో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పేదల



పెన్నిధి శ్రీపాద రావు......ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న మాట్లాడుతూ.. శ్రీపాద రావు గారు ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన స్పీకర్‌గా ఉన్న సమయంలోనే కాకుండా, సామాన్య కార్యకర్తగా ఉన్నప్పుడు కూడా ప్రజల కష్టాల్లో తోడున్నారని గుర్తు చేసుకున్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**యువతకు స్ఫూర్తిప్రదాత.......**

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, అంకితభావం కలిగిన రాజకీయాలకు శ్రీపాద రావు గారు నిలువుటద్దమని అన్నారు. నేటి యువ నాయకత్వం ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత గారు మాట్లాడుతూ, పలిమెల మండల అభివృద్ధిలో ఆయన వేసిన అడుగులు ఇప్పటికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు.

**విజయవంతమైన వేడుకలు.....**

ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీపాద రావు గారి నామస్మరణతో పలిమెల కేంద్రం మారుమోగింది.

## గ్రామపంచాయతీ లో మాజీ స్పీకర్ జయంతి వేడుకలు

**పలిమెల, మార్చి 02, ప్రభాత వార్త:**



పలిమెల గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి మాట్లాడుతూ, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ రాజకీయ జీవితానికి ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని శ్రీపాదరావు సేవలను స్మరించుకున్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## కాటారం ఎంజేపీటీడబ్ల్యూటీఎస్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలని ఆదేశం**

**కాటారం తహసీల్దార్ నాగరాజు**

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (ఎంజేపీటీడబ్ల్యూటీఎస్ ) బాలుర పాఠశాలను సోమవారం కాటారం తహసీల్దార్ నాగరాజు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల ఆరోగ్యం మరియు మెనూ అమలు తీరును స్వయంగా పరిశీలించారు. పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన సరుకుల నాణ్యతను పరిశీలించి, పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న భోజనం నాణ్యత, తాగునీరు మరియు ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా ఆర్‌ఓ ప్లాంట్‌ను నిరంతరం పర్యవేక్షి ంచాలని, మొరాయిస్తే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా భోజన నాణ్యత, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత మరియు పాఠశాల/హాస్టల్ ప్రాంగణాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.



## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**



విలువల రాజకీయాలకు నిలువుటద్దం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 91వ జయంతి వేడుకలను సోమవారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీపాదరావు కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జన్మించి, సర్పంచ్ స్థాయి నుండి శాసనసభ స్పీకర్ స్థాయి వరకు ఎదిగిన తీరు నేటి తరానికి ఆదర్శమని కాటారం తాసిల్దార్ ఏ నాగరాజు పేర్కొన్నారు. మండల రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు శ్రీపాదరావు గారి అభిమానులు పాల్గొన్నారు.

## ఒడిపిలవంచలో ఘనంగా శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు

**పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ**

**శ్రీపాద రావు ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి**

**ఒడిపిలవంచ ఉప సర్పంచ్ ఇసునం మహేందర్**

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను ఒడిపిలవంచ గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉప సర్పంచ్ ఇసునం మహేందర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమేడ పోచయ్య, కొత్త మూర్తి, కొలుగూరి స్వామి, వావిళ్ళ శ్రీనివాస్, ఇసునం రాజబాబు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ లో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కాటారం నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ సేవలను గుర్తుచేసుకున్నారు.

## ధన్వాడలో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

**నిస్వార్థ ప్రజాసేవకుడిగా శ్రీపాద రావు చిరస్మరణీయుడు**

**ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్**

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను సోమవారం ఆయన జన్మస్థలమైన ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి మరియు పాలకవర్గ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ... ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, సర్పంచ్ స్థాయి నుండి అసెంబ్లీ స్పీకర్ స్థాయి వరకు ఎదిగిన శ్రీపాద రావు ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాజకీయాల్లో విలువలతో కూడిన పాలనను అందించిన అరుదైన నాయకుడు ఆయనని, తన సొంత గ్రామమైన ధన్వాడ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేమని గుర్తు చేసుకున్నారు. ఆయన 1964 నుండి 1983 వరకు వరుసగా మూడుసార్లు ధన్వాడ సర్పంచ్‌గా ఎన్నికై ఏకగ్రీవంగా సేవలందించారని, ఆ సమయంలో గ్రామం ఎన్నో అవార్డులను అందుకుందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి మాట్లాడుతూ... నిరాడంబరతకు, నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన శ్రీపాద రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ స్పీకర్ సేవలను స్మరించుకున్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీరోడ్డు పనులు



**నర్మెట, మార్చి2 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలోని శివాలయం వద్ద రూ.3లక్షల విలువైన, ఎస్సీ కాలనీలో రూ.2లక్షలు మొత్తం రూ.5లక్షల ల విలువైన ఎన్.ఆర్ ఈజిఎస్ నిధులతో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రోడ్ల పనులను వారి ఆదేశాల మేరకు సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చింతకింది సురేష్, మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నక్కలరవి, వార్డు సభ్యులు గుర్రాల పద్మ దయాకర్‌రెడ్డి, మండల నాయకులు కల్లూరి గణేష్, ముక్కెర మహేందర్, కొర్ర రాజ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీకేంద్రం తనిఖీచేసిన సర్పంచ్ హైమ



**నర్మెట, మార్చి2 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని మచ్చుపాడు గ్రామంలోని 4వ వార్డులోని అంగన్వాడి సెంటర్లలో సర్పంచ్ లింగాల హైమా రమేష్ పాలక మండలి ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పిల్లలకు వండిన భోజనం పరిశీలించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలకు బాలింతలకు పోష్టికాహారం లోపం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో వారికి మంచి విటమిన్స్ కలిగి ఉన్న ఆహారం అందించాలని సంకల్పంతో ప్రభుత్వం బాలామృతం, కోడిగుడ్లు, పప్పు దినుసులు తదితర ఆకు కూరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నారని, గ్రామంలోని ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనిగాల రాజిరెడ్డి, గ్రామ వార్డు సభ్యులు గుండెటి రామచందర్ గౌడ్, గొల్లపల్లి కుమార్, బైరగొని మాధవి, కోలపూరి అంజమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీఎస్ఆర్‌నగర్ పాఠశాలలో ముందస్తుగా హోలీ సంబరాలు



**బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలో హోలీ పండుగ ను పురస్కరించుకొని వివిఎస్ఆర్ నగర్ పాఠశాలలో ముందస్తు గా హోలీ సంబరాలను పిల్లలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ పిల్లలు అందరు ఒకరినొకరు రంగులు జల్లుకొని ఉత్సాహంగా ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ దాస్యం, ఉపాధ్యాయులు రాజేందర్ కుమార్, అంగన్వాడీ టీచర్ హాజీరా, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

**కొడకండ్ల, మార్చి2 ప్రభాతవార్త :**

ఏడునూతుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎంఈఓ, డీఈఓ, కలెక్టర్ ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా జి.అనుశ్రీ, డీఈఓగా టి.సాత్విక్, ఎంఈఓగా బి.సాత్విక్, పాఠశాల హెచ్ఎం గా సుహాన్, ఇతర విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో జి.బాలపోరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కట్కూరు గ్రామంలో వీధికుక్కల స్వైరవిహారం



**బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :**

మండలంలోని కట్కూర్ గ్రామంలో విపరీతమైన కుక్కల బెడద ఉన్నదని ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావడానికి కూడా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నరని కట్కూర్ గ్రామప్రజలు ఆరోపణలు చేశారు. సోమవారం గ్రామంలో బుల్లి ఐలయ్య కుమారుడిపై కుక్కలు దాడిచేయడం వలన సిద్దిపేట హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడన్నారు. ఇటీవల కాలంలో కుక్కలు విపరీతంగా ప్రజలపైన దాడులు చేస్తుండంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. గ్రామసర్పంచ్ ఉన్నత అధికారులు ఇట్టి సమస్యపై చర్యలు తీసుకొని పరిష్కారం చూపించాలని కోరారు.

## ప్లాట్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి



**జనగామ కల్చరల్, మార్చి2 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కేంద్రంలో జనగామ నుండి దిద్దేడ వరకు నేషనల్ హైవే జాతీయ రహదారి 365 బి బైపాస్ లో ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించినాక బైపాస్ రోడ్డు పనులు కొనసాగించుకోవాలని బాధితుల పక్షాన బొట్ల శేఖర్, బూడిద ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పదిహేను సంవత్సరాల క్రితం ప్లాట్లు 470మంది కొనుగోలు చేసుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వం బైపాస్ రోడ్డు వంకతో బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు పనులు ప్రారంభించారన్నారు. ఎన్నిసార్లు జనగామ ఆర్డీవోతోపాటు జనగామ జిల్లా కలెక్టర్ కి విన్నవించుకున్న పట్టించుకోకుండా బాధితులను రోడ్డుపాలు చేశారని, ఇప్పటికైనా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి 470 కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తుటి దేవదానం, జిల్లా సహాయ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య, సిఐటియు టౌన్ కమిటీ మెంబర్ గచ్చగల వెంకటేష్, గంగరబోయిన మల్లేష్, రాజ్, శివరాత్రి రాజు, బూడిద నవీన్, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ మెరిట్‌స్కాలర్‌షిప్‌కు ఎంపికైన రామ్‌చరణ్

**బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :**



నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌కు సూరంపల్లి రామ్ చరణ్ ఎంపికైనట్లు పడమటికేశ్వపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాటోత్ విజయ తెలిపారు. బచ్చన్నపేట మండలం పడమటికేశ్వపూర్ విద్యార్థులు విజయబావుట ఎగురవేస్తూనే ఉన్నారు. వివరల్లోకి వెళితే 2025-26 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కు సూరంపల్లి. శ్రీనివాస్ కనకలక్ష్మి కుమారుడు సూరం పల్లి రామ్ చరణ్ సెలెక్ట్ అయ్యాడు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని జాటోత్ విజయ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి కారకులు అయినా ఉపాధ్యాయులను పడమటి కేశ్వపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ, ప్రధానోపాధ్యాయులు విజయ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు.

**.మహాముత్తారం, మార్చి 2, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వక్కల సదపలి ఆధ్వర్యంలో, , ఘనంగా జరిపారు. కేక్ కటింగ్ చేశారు శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారు. మంథని నియోజక వర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించారన్నారు. అనంతరం శాసనసభ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించి సభా పరిపాలనలో నిష్పక్ష పాత్ర ధోరణి ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, సరస్వతీ పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గద్దం రాజాబాబు, ప్రచార కమిటీ కార్యదర్శి రాజు, మాజీ కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మహాముత్తారం యూత్ టౌన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, కనుకునూరు మాజీ ఎంపిటీసీ తోలం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ కార్యదర్శి మోత్కూరు రవి, మండల ప్రధాన కార్యదర్శి, మల్లయ్య, మండల ఉపాధ్యక్షురాలు బౌతు రమ్య, మల్లయ్య, నాయకులు ఎల్ దుర్గయ్య, సర్పంచులు అట్టెం రమేష్, జాటోత్ రాజు నాయక్, సగులం అనసూయ నరసింహ, చీపురు రాజు మల్లయ్య, పులుసే సుమలత రాజు, సింగారం మాజీ సర్పంచ్ ముక్కెరరాజేశ్వరి నరసయ్య, మీనాజీపేట మాజీ సర్పంచ్ ఓలపు శంకరయ్య, ఉపసర్పంచ్ ర్యానేని పూజిత కృష్ణంరాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు మాదం ప్రసాద్, వార్డు మెంబర్లు నితిన్, రాజయ్య, లావణ్య సుమన్, తిరుమల ధర్మయ్య, రాజేందర్, పోలారం వార్డ్ మెంబర్లు, ఏనుగు మోనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి సంతోష్, పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాబు, నూకల రవి, జాడిబాబు, కొండ రామచంద్రం, ముక్కెర చంద్రయ్య, చిటూరి అశోక్, లింగ మళ్ళ మల్లేష్, లింగమల రాజు, శ్రీపతి శ్రీనివాస్, గంధం లచ్చయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, కలవచర్ల రజాకర్,గాదె రవీందర్, జోడ విజేందర్, జాడి సతీష్, మంతెన వెంకటేష్, వావిల్లా రవి, మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధిగా శ్రీపాదరావు సేవలు

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతిదుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికి, సామాజిక శ్రేయస్సుకు శ్రీపాద రావు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోనికతో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మహిళా హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఫార్మసిస్ట్ రసియా, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, స్టాఫ్ నర్స్ కృపావరం, మహిళా హెల్త్ అసిస్టెంట్ కుమ్మరి రజిత, ఆశా కార్యకర్తలు రమ, సమ్మక్క, లత, రాజు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని మాజీ స్పీకర్‌కు నివాళులు అర్పించారు.

## యూత్ పార్లమెంట్ జిల్లాస్థాయి పోటీ

**జనగామ టౌన్, మార్చి2 ప్రభాతవార్త :**

తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల బాలికలు జనగామ నందు వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు "50 ఏళ్ల ఎమర్జెన్సీ భారతీయ ప్రజాస్వామ్యానికి పాఠాలు "అనే అంశంపై పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సంధ్యారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.18 నుంచి 25 ఏళ్ల వయసు కలిగిన, ఆసక్తి కల అభ్యర్థులు ఈనెల 5వ తేదీ ఉదయం 10గంటలకు తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల బాలికలు జనగామనందు పాల్గొనాలని తెలిపారు. దీనికోసం విద్యార్థులు మైభారత్ యాప్‌లో ముందుగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న విద్యార్థులు తమ కళాశాల బోనఫైడ్ సర్టిఫికెట్‌తో రావాలని పేర్కొన్నారు. కేంద్ర యువజన శాఖ నేతృత్వంలో జరిగే పోటీలను మై భారత జిల్లా అధికారి సిహెచ్. అన్వేష్, కేయూ ఎన్ఎస్ఎస్ కాలేజీ ఆర్డినేటర్ ప్రొ. ఈసం నారాయణ, టీజీటీడబ్ల్యుఆర్‌డీసీ జి. జనగామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. సంధ్యారాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.అరుణ కుమారి సమన్వయం చేయనున్నారని తెలిపారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల సాధనపై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీషు వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలపై భయం లేకుండా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వ్రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ "విజయపథం" సందేశ లేఖలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### .జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశాలు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి,సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 59 దరఖాస్తులు అందాయి. వాటిలో భూ సమస్యలు 14, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్లు 14, ఉపాధి కల్పనకు సంబంధించినవి 4, ఇతర శాఖలకు చెందినవి 13 ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ అంశాలను సమీక్షిస్తూనని తెలిపారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని స్పష్టం చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్లాబ్ స్థాయి పూర్తయిన ఇళ్లను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. పూర్తయిన ఇళ్లకు వారానికి కనీసం 10 చొప్పున గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు పూర్తి సన్నాహాలు చేయాలి

### అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మార్చి 14 నుంచి నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో లైన్ శాఖల అధికారులతో పరీక్షా ఏర్పాట్లపై చర్చించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని, కేంద్రాలను సందర్శించే అధికారులు కూడా తమ మొబైల్ ఫోన్లను క్లాక్‌రూమ్‌లో జమ చేసి మాత్రమే లోపలికి వెళ్లాలని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు కూడా సెల్‌ఫోన్లు తీసుకురావద్దని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఇద్దరు పోలీసు సిబ్బందిని నియమించాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు సమాధాన పత్రాల పంపిణీ సమయంలో పోలీసుల సమక్షంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. ఎమ్మార్వోలు పరీక్షా కేంద్రాలను సందర్శిస్తారని, జిల్లా స్థాయి అధికారులు సెట్టింగ్ స్క్వాడ్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖకు సూచించారు. తాగునీటి సదుపాయాలు కల్పించాలని గ్రామీణ జల సరఫరా, పంచాయతీ శాఖలకు ఆదేశించారు. కేంద్రాల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల రాకపోకలకు అనుగుణంగా బస్సులు నడపాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రారంభానికి గంట ముందు, ముగిసిన తర్వాత కూడా తగిన సంఖ్యలో బస్సులు నడపాలని పేర్కొన్నారు. ఈ సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :**

రక్తం దానం చేయడం వల్ల మనిషి ప్రాణాలను నిలబెట్టిన వారమైతామని ములుగు జిల్లా బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడె నాగజ్యోతి అన్నారు. సోమవారం ప్రగల్లపల్లి గ్రామంలో రక్తదాన శిబిరంను ప్రారంభించి మాట్లాడారు. మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ మరియు చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అమ్మ జన్మనిస్తుంది రక్తదానం పునర్జన్మనిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగల్లపల్లి గ్రామస్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులు తెలిపారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణలోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల, ఆదిలాబాద్ ప్రాంతీయ క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రతి క్రీడా పాఠశాలలో 20 మంది విద్యార్థులను (10 బాలురు, 10 బాలికలు) ఎంపిక చేయనున్నారు. నిర్దేశిత పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా మెరిట్ ప్రకారం ఎంపిక జరుగుతుంది. 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు. ఈ నెల 26 నుంచి మార్చి 4 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి. ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో జరుగుతుంది.

**ఎంపిక షెడ్యూల్:..** మండల స్థాయి ఎంపికలు: మార్చి 13 నుంచి 17 వరకు .. జిల్లా స్థాయి ఎంపికలు: మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు .. రాష్ట్ర స్థాయి ఎంపికలు: ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు .. కౌన్సెలింగ్: మే 13, 14 తేదీల్లో నిర్వహిస్తారు.

**అవసరమైన పత్రాలు:..** వయస్సు, చదువు ధ్రువపత్రాలు.. జనన నమోదు ధ్రువపత్రం.. పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు – 5 .. మూడో తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్.. ఆధార్ కార్డు.. కుల ధ్రువపత్రంజిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పాల్గొనాల్సి ఉంటుందని జిల్లా క్రీడల అధికారి బి. రామ్ మోహన్ తెలిపారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



సోమవారం కలెక్టరేట్‌లో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 87 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన సేవలు, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్, ఆర్డీఓ వెంకటేష్, డీపీఆర్ఓ రఫీక్, ఏఓ రాజ్‌కుమార్, తహసిల్దార్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం విద్యుత్ ఘాతానికి రెండు గృహాలు, కుటుంబాలకు సంబంధించిన సమానులు పూర్తిగా ఖాళీ బూడిద అయ్యాయి. కాగా ప్రమాద బాధితులను ఆదుకుంటామని ఉపసర్పంచ్ సంజన రెడ్డి అన్నారు. సోమవారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ సునీల్ మరియు జిపిఓ సాంబశివరావు లతో కలిసి అగ్ని ప్రమాద సంఘటనను అడిగి తెలుసుకుని పంచినామా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజన మాట్లాడుతూ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి రెండు కుటుంబాల బాధితులు సర్వస్వం కోల్పోవడం జరిగిందన్నారు. ప్రమాద బాధితులైన రాంబాబు, రవి లను ఆదుకుంటామని ప్రభుత్వపరంగా అన్ని రకాల సహకారం అందేలా చర్యలు చేపడతామని అన్నారు. రెవెన్యూ అధికారుల చొరవతో తాత్కాలిక సహాయంగా ఇరు కుటుంబాలకు 30 కిలోల రైస్ అందించడం జరిగిందని, ఆర్థిక సహాయంగా రెండు రోజుల్లో బాధితుల ఖాతాలో సుమారు 3000 రూపాయలు జమ అవుతాయని అన్నారు. ప్రమాద బాధితులకు ఇందిరమ్మ గృహాలు అదే విధంగా మంత్రి సీతక్కతో మాట్లాడి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

## కరాటే పోటీల్లో మెరిట్ విద్యార్థి అద్భుత ప్రతిభ



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** 8వ స్టేట్ లెవెల్ చోటే ఖాన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో మెరిట్ పాఠశాల విద్యార్థి అద్భుత ప్రదర్శనను కనబరిచారు. సోమవారం మెరిట్ పాఠశాలలో కరస్పాండెంట్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత ఆదివారం మేడారంలో జంపన్న భవన్ లో జరిగిన 8వ స్టేట్ లెవెల్ చోటే ఖాన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో మా పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న గొంది విగ్నేందర్ రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. విగ్నేందర్ భవిష్యత్తులో మరెన్నో పోటీలలో పాల్గొని పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మిత్రులకు మంచి పేరు ప్రతిష్టలు సాధించి పెట్టి అద్భుతంగా రాణించాలని కోరుతున్నామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పి గౌతమి కిరణ్ కుమార్ లు విద్యార్థిని అభినందించి షీల్డ్ అందజేసి ఆశీర్వదించారు. క్రీడలు ఎంతో అవసరమని క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన ఫారెస్ట్ అధికారులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలం లోని పాలంపేట గ్రామంలోని గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయంను సోమవారం ఐజిఎఫ్ డాక్టర్ త్రినాథ్ కుమార్, సిసిఎఫ్ ప్రభాకర్ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. వారి వెంట ములుగు డి ఎఫ్ వో రాహుల్ కిషన్ జాదవ్, భూపాలపల్లి డి ఎఫ్ వో నవీన్ రెడ్డి,ఎఫ్డి వో సత్యయ్య, ఎఫ్ బి వో కిషన్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, తదితరులు ఉన్నారు.

## నేటి నుండి నాగులమ్మ మహా జాతర

ఆదివాసీ పూజారులు,వడ్డే లతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు





**మంగపేట మార్చి2, ప్రభాత వార్త.** నాగులమ్మ ను తర తరాలుగా ప్రకృతి దేవత గా ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు మార్చ్ 5 న నిండు జాతర, నాగులమ్మ పగిడిద్ద రాజులకు కళ్యాణం, అగ్నిగుండాలు అలరించనున్న ఆదివాసీ దింసా,గుస్సాడి నృత్యాలు కార్య క్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సా పూర్ గ్రామం లో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఘనం గా నిర్వహించ నున్నారు .ప్రతి రెండేళ్ల కోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారం లో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీ గా వస్తుంది. పూజ కార్య క్రమ వివరాలను బాడిశ.రామకృష్ణ స్వామీజీ తెలియ జేసారు.మార్చ్ 03 న మండె మెలుగుట కార్యక్రమం తో జాతర ప్రారంభ మవుతుందని, మార్చ్ 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండొర్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు,అదేసమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేసి నాగులమ్మ ఆలయం వద్ద కు తీసుకు వొచ్చి ప్రతిష్టిస్తారు. మార్చి 5 న నిండు జాతర. అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం(వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్య క్రమాన్ని నిర్వహిస్తారు.రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రోక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం. తెల్ల వారు జామున 3 గంటల సమయం లో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది.మార్చి 6 న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని,మార్చి 7 న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందని తెలిపారు.

## రేలకుంట క్రాస్ వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు.

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామ సమీపంలోని రేలకుంట క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పోలీసులు మరియు సంబంధిత శాఖల అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు సీఐ సురేష్, ఎస్సై చంద్రశేఖర్, ఆర్టీఏ అధికారి శ్రీనివాస్, ఆర్ బి ఏఈ చేతన్, నేషనల్ హైవే ఇన్‌చార్జ్ నాంచారయ్య కలిసి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి పరిస్థితులను అంచనా వేశారు. యూటర్న్ వద్ద స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, వాహనాలు మెల్లగా వెళ్లేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అలాగే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు త్వరలో చేపడతామని అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

ప్రిన్సిపాల్ రేణుక



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 2:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా బి రేణుక అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సామాజిక శాస్త్రాల ఆధ్వర్యంలో పీజీ ప్రవేశ పరీక్షలు, మరియు పోటీ పరీక్షల సన్నద్ధత కోసం ప్రత్యేక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ప్రవేశ పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలకు సమర్థవంతమైన ప్రిపరేషన్ ప్రతి విద్యార్థికి అవసరం, అనంతరం కెరీర్ గైడెన్స్ సెల్ కకన్వీనర్ ఫిజిక్స్ విభాగాధిపతి డి. నవీన్ పరీక్షలకు సిద్ధం కావడానికి సమయపరమైన స్టడీ ప్లాన్, ప్రాక్టీస్ మరియు జ్ఞాపకశక్తి పద్ధతులు, ప్రిపరేషన్ స్ట్రాటజీస్ పై పలు సూచనలు చేశారుఈ కార్యక్రమంలో పలు విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## పారిశుద్ధంపై వార్డు సభ్యురాలు ప్రత్యేక శ్రద్ధ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 2** మండల కేంద్రంలోని మానసపల్లి 12వ వార్డు మెంబర్‌గా గెలుపొందిన కొయ్యల కృష్ణవేణి తనదైన శైలిలో ప్రజాసేవలో చురుగ్గా పాల్గొంటూ తమ బాధ్యతను నిర్వహిస్తూ తమ వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తమ వార్డులోని డ్రైనేజీ కాల్వలను స్వయంగా పరిశీలించి, శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటూ, పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటికి వెంటనే పరిష్కారం చూపేందుకు అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ, "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ప్రధాన లక్ష్యం. నా వార్డు అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి సమస్యకు పరిష్కారం చూపేలా నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కృష్ణవేణిసేవలను స్థానిక ప్రజలు ప్రశంసిస్తూ, తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## మల్లంపల్లిలో విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**మల్లంపల్లి,ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని కొడిశలకుంట గ్రామం మరియు నిమ్మ నగర్, రహీం తండాలో సోమవారం విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న డామేజ్ కేబుల్స్, లూజ్ లైన్లను త్వరలోనే సరి చేస్తామని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్, వెంకట్ రెడ్డి తెలిపారు. అలాగే ఎల్ఐ సుధీర్ రెడ్డి, లైన్ మెన్ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాల్లో మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న గృహాలు కొత్త మీటర్లు తీసుకోవాలని ఏఈ గ్రామస్తులకు సూచించారు. రైతులు తమంతట తాము విద్యుత్ లైన్ పనులు చేయకుండా, ఏదైనా సమస్య ఉంటే వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిశలకుంట మరియు నిమ్మ నగర్ రహీం తండా గ్రామాల సర్పంచులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పూర్వవైభవాన్ని కోల్పోయిన పరకాల

### వలస పోతున్న వ్యాపారులు..
### కళ తప్పిన శోభ ..
### నాటి ఉద్యమ గడ్డ చతగీల పడింది

**( పరకాల ప్రభాతవార్త**

)ఒకప్పుడు చుట్టు ప్రక్కల గ్రామ జనులు అవసరాలరీత్యా పరకాలకే వచ్చేవారట. ఆ కాలంలో పరకాల (పర్రెకాల్వ) కరీంనగర్ జిల్లాలో ఉండేది. నిజాం పాలనలో, రజకార్ల దౌర్జన్యాలకు, దాష్టికాలకు బలైన ఈ ప్రాంత ప్రజలు భూమి కోసం భుక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఉవ్వెత్తున ఎగిసి పడిన కాలమది. ఆ సమయంలో దేశానికి, స్వాతంత్రం వచ్చినా హైద్రాబాద్ సంస్థానం భారతదేశంలో కలువలేరు. పోలీసు యాక్షన్ తర్వాత పరకాల ప్రాంతం ఓరుగల్లు జిల్లాలో కలిసింది. తోలుత పరకాల మున్సిపాలిటీ అయింది. తదనంతరం గ్రామ పంచాయతీ అవతరించి, పరకాల చుట్టు పక్కల ప్రాంతాలలో కలిసి సబ్ డివిజన్ గా విలసిల్లింది. అలాంటిది జిల్లాల విభజనతో పరకాల బోసిపోయింది. ఒకప్పుడు వ్యవసాయ



ఉత్పత్తులు పరకాలలోనే రైతులు విక్రయించేవారు. ప్రతి ఆదివారం అంగడి నిర్వహించేందుకు అలాంటిది నూతన జిల్లాల ఏర్పాటుతో తన ఉనికిని కోల్పోయింది. పరకాల నిరాటంకంగా నడిచే వ్యాపారాలు ఒక్కొక్కటిగా ఖాళీ అవుతున్నాయి. ఇక్కడ బేరపారాలు లేక వ్యాపారులు వలస వెళ్లిపోతున్నారు. దరిమిల ఆయా ఇంటి యజమానులు టూ లెట్ (అద్దెకు ఇవ్వబడును) అనే బోర్డు తగిలిస్తున్నారు. పూర్వవైభవం సంతరించుకోవాలంటే పరకాలను అమరవీరుల జిల్లాగా చేయాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ బిఆర్ఎస్ పాలకులు చేయలేదు. జిల్లా కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయి బిఆర్ఎస్ దానిని తుంగలో తొక్కేసింది. పరకాలకు పూర్వ కళావైభవం వచ్చేలా చేయాల్సిన బాధ్యత పాలకులకు ఎంతయినా ఉందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.




## ధర్మసాగర్‌లో ఘనంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ధర్మసాగర్, మార్చి 2 (ప్రభాతవార్త )**




:ధర్మసాగర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి–ఎలియా ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి దవాఖాన మరియు గణేష్ ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో సుమారు 150 మంది గ్రామస్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటి శస్త్రచికిత్స అవసరమైన 60 మందిని గుర్తించారు. వారికి సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి దవాఖానలో పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు రవాణా, భోజనం మరియు వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జి. గణేష్, నేత్ర వైద్య సహాయక నిపుణులు వి. శ్రీజ, నర్సింగ్ ఆఫీసర్ ఎం. రాణి, ఏఎన్ఎం జి. కవిత, కోఆర్డినేటర్ టి. పూజ, ఏ. ఓంచక్రం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.

## నేరెళ్ల శైలజకు కేయూ డాక్టరేట్

**మార్చి 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓబీసీ ఆధ్వర్యంలో నేరెళ్ల శైలజకు కేయూ డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సన్మానించింది. కాకతీయ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగంలో 'ఆహార–ఆహారేతర పంటల ఆర్థిక విశ్లేషణ' అంశంపై పరిశోధన చేసి నేరెళ్ల శైలజ డాక్టర్ పొందారు. గడ్డం భాస్కర్ పర్యవేక్షణలో ఈ పరిశోధన పూర్తి చేసి డాక్టర్ అందుకోవడం విశేషం. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఓ బి సి ఆధ్వర్యంలో హనుమకొండలోని ఓబీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేరెళ్ల శైలజకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ అధ్యక్షులు మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతను నిర్వర్తించుకుంటూనే పేదరికం ఆయుధంగా మనసుకుని కష్టపడి ఉన్న అభ్యసించి సాధించడం గొప్ప విషయం అని అన్నారు. మహిళలు డాక్టర్ తీసుకొని ఉన్నత విద్యలో రాణించాలని మెరుగైన ఉపాధి అవకాశాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శైలజ మారుమూల ప్రాంతం నుంచి తెలుగుమాధ్యమంలో చదివి డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ నేరెళ్ల శైలజ సాధారణ కార్మిక కుటుంబానికి చెందినవారని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అభ్యసించి తన పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందడం తనకు ఆనందంగా ఉందన్నారు. పీహెచ్‌డీతో ఆగిపోకుండా పోస్ట్‌డాక్టోరల్ పరిశోధనలు చేయాలని, జాతీయ–అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని మారుతున్న పరిస్థితులను



అవగాహన చేసుకోవాలని, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పద్మజా రాణి మాట్లాడుతూ మహిళలు శైలజ లాగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. మహిళా అభ్యున్నతికి అందరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఓబీసీ జాయింట్ సెక్రటరీ వేణుమాధవ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని మారుమూల ప్రాంతం నుంచి చదివి డాక్టరేట్ పొందడం గర్వకారణమన్నారు. సన్మాన సభలో పాల్గొన్న వక్తలు గడ్డం భాస్కర్ పర్యవేక్షణలో అనేక మంది పరిశోధకులు ఎంఫిల్, పీహెచ్‌డీ పట్టాలు పొందడం గర్వించదగిన విషయమని తెలిపారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్నందుకు ఆయనను అభినందించారు. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ యువతకు మార్గనిర్దేశం చేస్తున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రామస్వామి గౌడ్, బోనగిరి యాదగిరి గౌడ్, సంధ్య రాణి, ఓబీసీ జాయింట్ సెక్రటరీ ఎంఎన్ మూర్తి, చక్రపాణి, ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళా దొంగ అరెస్ట్

**మార్చి 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




:హాస్టళ్లలో ఉంటూ మొబైల్ ఫోన్లు మరియు నగదు దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు. లావుడి తండా, తుంగపాడ్ గ్రామం, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా కు చెందిన లావుడి సరిత (27), తండ్రి నాగ నాయక్, కులం లంబడ, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి 2023 సంవత్సరం నుండి నల్గొండ, హైదరాబాద్ మరియు నార్కెట్‌పల్లి ప్రాంతాల్లో హాస్టళ్లలో ఉంటూ తనను తాను డాక్టర్‌గా పరిచయం చేసుకుని ఇతర యువతుల మొబైల్ ఫోన్లు మరియు నగదు దొంగతనాలకు పాల్పడుతున్నది. ఈ క్రమంలో ఆమెపై నల్గొండ, మలక్‌పేట్, నార్కెట్‌పల్లి, చైతన్యపురి, నల్గొండ టూ టౌన్, ఉప్పల్ మరియు మిర్యాలగూడ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై, గతంలో జైలుకు వెళ్లి వచ్చినది. గత నెల 10వ తేదీన ములుగు రోడ్డులోని సన్‌రైజ్ హాస్టల్‌లో ఒక యువతి వద్ద ఉన్న సుమారు రూ.40,000 విలువైన ఒప్పో మొబైల్ ఫోన్‌ను దొంగతనం చేసినది. మరుసటి రోజు నయీమ్ నగర్‌లోని స్వప్న గర్ల్స్ హాస్టల్‌లో మరో యువతి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న రూ.5,000 నగదు దొంగతనం చేసినది. హాస్టల్లో ఉండేందుకు వార్డెన్ ఆధార్ కార్డు అడిగినప్పుడు, తన మొబైల్‌లో ఆధార్ కార్డు చూపించి మరుసటి రోజు పంపిస్తానని చెప్పి మాయమాటలు చెప్పి తప్పించుకునేది. నిన్నటి రోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై పరశురాములు మరియు సిబ్బంది అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితురాలిని చాకచక్యంగా పట్టుకుని, ఆమె వద్ద నుండి రూ.40,000 విలువ గల ఒప్పో మొబైల్ ఫోన్ మరియు రూ.5,000 నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ముగిసిన తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల రాజకీయ శిక్షణ తరగతులు

**మార్చి 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో గత పది రోజులుగా జరుగుతున్న తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవం సోమవారం (మార్చి 2, 2026) ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వారి సతీమణి అవంతి రెడ్డి తో కలిసి రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గాంధీ కుటుంబానికి చెందిన ఒక అరుదైన పెయింటింగ్ జ్ఞాపికను రాహుల్ గాంధీ కి అందజేశారు. ఈ శిక్షణ తరగతులు "సంఘటన్ సృజన్ అభియాన్" పేరిట ఫిబ్రవరి 21న



ప్రారంభమయ్యాయి. ఇందులో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 75 మంది డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్, ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల చట్టాన్ని పక్కగా అమలుపరచాలి

**మార్చ్ 02, ప్రభాతవార్త, సుబేదారి :**

2007 తల్లిదండ్రులు వయోవృద్ధుల చట్టాన్ని ప్రాధాన్యతా క్రమంలో అమలుపరచాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ కార్యవర్గం కలెక్టర్ శ్రీమతి చాహత్ భాజ్ పాయ్ ని కోరడం జరిగింది. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని జిల్లాకలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతఅభివందనాలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సేనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ తరపున ప్రతిసోమవారం గ్రీవెల్స్ సెల్ కు జిల్లానుండి వివిధ ప్రాంతాలనుండి వచ్చే వారందరికి సంస్థ కార్యవర్గ సభ్యులు ఉచితంగా దరఖాస్తులను రాసి ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గత సంవత్సరం జిల్లాపరిషత్ ప్రాంగణంలో ప్రారంభించిన వృద్ధుల డేకేర్ సెంటర్ ను సందర్శించాలని కోరారు. నూతన కలెక్టర్ ని కలిసిన వారిలో సంస్థ కార్యదర్శి తేరాల యుగంధర్, తదురి లక్ష్మి నారాయణ, మార్క రవీందర్ గౌడ్, ఎస్. రమేశ్, శీలం వెంకటేశ్వర్లు, గుంటి సీతారాములు, కొండబత్తిని రాజేందర్ సి. డబ్ల్యూ.సి. సభ్యులు కజాంపురం దామోదర్ తదితరులు ఉన్నారు.



# మార్కెట్ లో నెలకొన్న గందరగోళం

**అడ్తిదారుల నిరసన తో రైతుల ఆందోళన**

**మార్కెట్లో ఆలస్యంగా మొదలైన కొనుగోల్లు**

వరంగల్ సిటి మార్చి2 ప్రభాతవార్త



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అడిదారులు,పోలీసుమధ్య తలెత్తిన సమస్యలు తో రైతులు అవస్థలు పడాల్సి వచ్చింది. సోమవారం ఉదయం 7 గంటలకు కావాల్సి కొనుగోలు పాట 10 గంటలకు మొదలైంది. దీంతో రైతులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం ఉదయం వరంగల్ ఏనుమాముల మార్కెట్ లోమిర్చి, పత్తి కొనుగోలు నిలిచాయి.దానితో ఆందోళన నెలకొనడం తో అసలు విషయం బయటపడ్డది.వరంగల్ మార్కెట్ అడీదారులు భూపాలపల్లి పోలీసులకు మధ్య వివాదంగా తెలిసి రైతులు ఆశ్చర్య పోయారు.భూపాలపల్లి నుంచి దొంగ సరుకు విషయం పై సోమవారం మార్కెట్లో వ్యాపారులు ధర్నా చేయడానికి అసలు కారణం.భూపాలపల్లి లోఇటీవల మిర్చి దొంగతనం జరిగిందని అక్కడి రైతులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన్నట్లు వినికిడి.రైతుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ మేరకు పోలీసులు దొంగలను పట్టుకొని విచారణ చేపట్టగా వరంగల్ లో అడ్తిదారులు కొనుగోలు చేసినట్లు గుర్తించారు.వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తుచేపట్టి అడిదారులను అదుపులోకి తీసుకోగా, అవమానంగా భావించిన వ్యాపారులు సోమవారం మార్కెట్లో నిరసనకు దిగారు. దీనిపై ఆగ్రహానికి గురైన రైతులు అధికారులతో మాట్లాడడానికి మార్కెట్ ఆఫీస్ కు బయలుదేరారు. అప్పటికే అక్కడ ఉన్న పోలీసులు రైతులను గేట్ల వద్దే అడ్డుకున్నారు.దీంతో ఆఫీసు గేట్ల వద్ద రైతులు నిరసన తెలిపారు. చివరకు డిఎంఒ సురేఖ, మార్కెట్కార్యదర్శి మల్లేశం, ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కు విషయాన్ని వివరించారు.కాగా,వారు ఇటు వ్యాపారులతో అటు పోలీస్ అధికారులతో మాట్లాడి సమస్యను సద్దుమణిగించారు. మార్కెట్ ఆఫీస్ గేట్ల వద్ద రైతులను అడ్డుకున్న పోలీసులు.సోమవారం వరంగల్ మార్కెట్ లో అడిదారులు, వ్యాపారులు నిరసన చేపట్టగాసుమారు మూడు గంటలు ఆలస్యంగా కొనుగోలు చేపట్టారు.




## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన అడుప రాజు

వర్ధన్నపేట/మార్చి 02 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మంద నర్సమ్మ (76) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు అడుప రాజు ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూల రాము,సట్ల అనిల్, కన్నెబోయిన దుర్గయ్య,మల్లెపాక దూడయ్య,మంద కుమారస్వామి, వేల్పుల కార్తీక్,మల్లెపాక రాకేష్,గడ్డల మహేష్, నాగరాజు,తాండ్ర హరీష్,చిన్నపెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎల్ ఎస్ ఆర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ మార్చి 2 ప్రభాతవార్త



ఈఎల్ ఎస్ ఆర్ (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంక్ లు గల పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరా సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లోని 11 వ డివిజన్ పరిధి లోగల ఐ హాస్పిటల్ వాటర్ ట్యాంక్, కే ఎం సి హాస్పిటల్ లో గల ఈ ఎల్ ఎస్ ఆర్, 24 వ డివిజన్ మట్టేవాడ ప్రాంతంలో గల ఈ ఎల్ ఎస్ ఆర్ తో పాటు 28 వ డివిజన్ లోని గాయత్రీ ఆలయం సమీపంలో గల ఈ ఎల్ ఎస్ ఆర్ లకు చెందిన వర్క్ ఇన్స్పెక్టర్లు లైన్ మెన్ లు, ఏ ఈ లు, డి ఈ లు ఈ ఈ లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. సమ్మర్ ను దృష్టిలో ఉంచుకొని ఆయా ఈ ఎల్ ఎస్ ఆర్ ల వాటర్ ఫిల్లింగ్ సమయాలను సమన్వయం చేసుకుంటూ ట్యాంక్ లను నింపాలని, రెగ్యులర్ గా సూచించిన సమయం ప్రకారం నీటి సరఫరా చేయాలని లైన్ మెన్ లు నిరంతరం ఒకరి తో మరొకరు పరిస్థితులకు అనుగుణంగా ఆయా ఈ ఎల్ ఎస్ ఆర్ లను ఫిల్లింగ్ చేసుకోవాలని, లైన్ మెన్ లు వారికి కేటాయించిన పరిధిలో నీటి లీకేజీ లను అరికడుతూ హ్యాండ్ బోర్ పంపు లకు మరమత్తు పనులు చేయించి వినియోగం లోకి తీసుకురావాలని, అన్నారు. ఈ ఎల్ ఎస్ ఆర్ లు ఉండే ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చూస్తూ సరిఅయిన లైటింగ్ ఏర్పాటు ఉండేలా చూసుకుంటు నీటి సరఫరాలో జాప్యం లేకుండా నిర్ణీత సమయానికి ప్రజలకు నీటి సరఫరా జరిగేలా చూడాలని మేయర్ అన్నారు. ఈ సమావేశం లో ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు డి ఈ లు రాజ్ కుమార్ సతీష్ రాగి శ్రీకాంత్ మొజామిల్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీకాలనిలో 42 లక్షలతో సీసీ రోడ్లు సాంక్షన్

గీసుగొండ ప్రభాతవార్త .



గీసుగొండ మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి 42 లక్షలతో సీసీ రోడ్లను సాంక్షన్ చేయించారు. ఈ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి. దౌడు ప్రవీణ్ కుమార్ , గీసుగొండ కాంగ్రెస్ అధ్యక్షుడు దౌడు భరత్, మాజీ ఎంపిటిసి కోమల ,వార్డు మెంబర్లు దౌడు సారిక, దామోదర్, ఇనుముల అభిలాష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి జి.హేమలతకు ఘన సన్మానం

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని కొనాయ మాకుల గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులను నిర్వహించి ఈరోజు సొంత జిల్లా కరీంనగర్ పంచాయతీ కి బదిలీపై వెళ్తున్న జి. హేమలతకి రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ,ఉద్యోగులు ఘనమైన వీడ్కోలు పలికారు.బదిలీ అయినటువంటి కార్యదర్శి మాట్లాడుతూ నా సొంత జిల్లాకు పోవడం ఆనందంగా ఉంది. ఇక్కడ చేసినంత కాలం బాగానే ఉంది కానీ రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది అన్నారు.ఈ సన్మాన కార్యక్రమానికి గీసుకొండ తహసిల్దార్ ఎండి. రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎం పి ఓ శ్రీనివాస్ ,ఏ పీ ఓ చంద్రకాంత్, ఆర్ఐ పి. సాంబయ్య ,సీనియర్ అసిస్టెంట్ షాజహాన్, యూనియన్ నాయకులు శంకరరావు, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**

వర్ధన్నపేట/మార్చి 02 ప్రభాత వార్త



వర్ధన్నపేట పట్టణంలోని 8వ డివిజన్లో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పర్యటించి, స్థానిక సమస్యలను పరిశీలించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం చేపట్టిన ఈ పర్యటనలో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకుని, తక్షణ పరిష్కార మార్గాలను చూపిస్తానని అన్నారు. పర్యటనలో భాగంగా వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన చైర్మన్, అక్కడ అందిస్తున్న విద్యా ప్రమాణాలను, వసతులను పరిశీలించారు. చైర్మన్గా ఎన్నికైన తర్వాత మొదటిసారి పాఠశాలకు విచ్చేసిన సారంగపాణి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. పాఠశాలలోని పలు సమస్యలను ఉపాధ్యాయులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా, వాటిని ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, నాణ్యతను తనిఖీ చేశారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా విస్మరించారని చైర్మన్ సారంగపాణి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నాం. త్వరలోనే విద్యార్థులకు అల్పాహారం, పాలు, స్టూడెంట్ కిట్ బ్యాగులను అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, 8వ మున్సిపల్ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి గాంధీ కుటుంబ చిత్రపటాన్ని అందించిన “సునయన“

గీసుగొండ మార్చి 2 ప్రభాతవార్త .




వికారాబాద్ జిల్లాలో ఉమ్మడి రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాహుల్ గాంధీ కి గీసుకొండ మండలంలోని గొర్రెకుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలేపాక సుమన్ యొక్క కూతురు “సునయన“ కాన్వాస్ పై పెయింటింగ్ వేసిన గాంధీ కుటుంబ సభ్యుల చిత్రపటాన్ని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తన సతీమణితో కలిసి రాహుల్ గాంధీకి అందజేశారు.

## మహిళా దినోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

వరంగల్ మార్చి 2 ప్రభాతవార్త

హనుమకొండ జిల్లా కలెక్టర్తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకల గోడ పత్రికను హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీ వేడుకలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా గెజిటెడ్ అధికారులకు క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించడం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మార్చి 3 శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో బహుమతులు ప్రదానం చేయబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస్ కుమార్, జిల్లా కార్యదర్శిడాక్టర్ ప్రవీణ్ కుమార్, సహాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మేన శ్రీను, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి, చంద్రశేఖర్, రమేష్ రెడ్డి, టీజీవో విమెన్ వింగ్ ప్రతినిధులు మాధవి, శ్రీ ప్రియ, పవిత్ర, హేమలత, చేతన, సౌజన్య, రజిత తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీని కలవడం సంతోషదాయకం





**- జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి**
**- డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణనాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వికారాబాద్‌లో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలవడం సంతోషదాయకంగా ఉందని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు పాల్గొని పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారన్నారు. సమావేశం అనంతరం సమావేశం అనంతరం రాహుల్ గాంధీ జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ తో ప్రత్యేకంగా మాట్లాడారన్నారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ఏకతాటిపైకి తీసుకువచ్చి క్షేత్ర స్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులకు అవసరమైన అన్ని రకాల అధికారాలు కల్పించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీని కలవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని, ఆయనను దేశ ప్రధానిగా చూడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. జనగామ జిల్లాలో ప్రతి ఒక్కరికి, ప్రతి గ్రామానికి ప్రభుత్వ పథకాలు చేరేలా, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేలా అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేస్తూ జిల్లాలో డీసీసీ కమిటీ, బ్లాక్, మండల,పట్టణ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల పనితీరును మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ శిక్షణలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులకు సర్టిఫికెట్‌లు జారీ చేసి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ ను ప్రత్యేకంగా అభినందించారన్నారు. జిల్లాలో జరిగే పార్టీ బలోపేత కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్‌తో వారి కుటుంసభ్యులతో కాసేపు మాట్లాడారని తెలియచేశారు.

## జనగామ



### ప్రజావాణి ఆర్జిలను త్వరితగతిన పరిష్కరించాలి
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ (86) అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీఆర్‌డీఓ వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీఏఓ అంబికా సోనీ, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామ సర్పంచ్ పెరబోయిన కళ్యాణి తండ్రి నీల కేశయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గోపాల్‌నగర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా తమ్మడపెల్లి గ్రామానికి చెందిన కంసాని బుచ్చి రెడ్డితల్లి కంసాని లక్ష్మీ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తమ్మడపెల్లి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత పలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, పోచన్నపేట సర్పంచ్ ఎండి ఫిరోజ్, నాయకులు మేకల రాజు, ముసినిరాజు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణాభివృద్ధిలో వార్డుసభ్యులపాత్ర కీలకం



బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :

గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపిడివో మమత బాయి అన్నారు. నూతనంగా ఎన్నికైన 26జీపీల వార్డు సభ్యులకు 5రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం బచ్చన్నపేట ఐకేపిలో రైతువేధికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వార్డుమెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తు న్నామని చెప్పారు. వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 26 గ్రామపంచాయితీల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### ఇంటర్ పరీక్షలకును ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్



జనగామ టౌన్, మార్చి2 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో భాగంగా జనగామ పట్టణంలోని ఏబివి ప్రయివేట్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లను సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్షాకేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు వివరాలు, సీసీ కెమెరాల పనితీరు, తాగునీరు, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసు కున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అంతరాయం లేకుండా



నిర్వహించాలని సూచించారు. అలాగే నిబంధనలు కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కళాశాల నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికుడికి ఘన నివాళులు

తరిగొప్పుల, మార్చి2 ప్రభాతవార్త :

మండల పరిధిలోని సోలిపురం గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేస్తున్న ఎర్ర అశోక్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా,మండల గ్రామ పంచాయతీ కార్మిక ఫోరం సభ్యులు అశోక్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఇన్సూరెన్స్ లేవకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది సభ్యులు మరణించినప్పుడు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని కావున తక్షణమే ప్రభుత్వం మండలంలోని 15 గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందికి ఇన్సూరెన్స్ చేపించాలని, అలాగే మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జిపి కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారోజు రాంచంద్రం, మండల అధ్యక్షుడు రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి నాగపూరి సతీష్, గ్రామ సర్పంచ్ దండెం శ్రీనివాస్, మధు, రాం నారాయణ, శశికళ, కనకయ్య, మరియా, యాదమ్మ పాల్గొన్నారు.




# వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

**-చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్**

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపల్ పరిధిలో వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండం లక్ష్మిరామనంద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు, 9వ వార్డుల్లో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 17వ వార్డు స్థానిక కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్ తో కలిసి పర్యటించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ 17వ వార్డు తోపాటు 9వ వార్డులో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు, వార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి



చేస్తామని అన్నారు. అదే విధంగా 17వ వార్డులో స్థానిక కౌన్సిలరు అయూబ్ ఖాన్ తో వారి వార్డులో పర్యటిస్తున్నప్పుడు వారు మా దృష్టికి తీసుకువచ్చి ప్రతి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. 17వ వార్డు మరియు 9వ వార్డుల్లో అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అర్హులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే పథకాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, జూలూరి కావ్య, వాటర్ సప్లై కొల్లూరి రంజిత్, వార్డు జవాన్ మాదాసి భరత్, మాజీ కౌన్సిలరు మేర్గ సాంబయ్య, మాజీ ఎంపీటీసీ పేరం బాబు రావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, 9వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల వీరస్వామి, మేరుగు కిరణ్, ఆకుల శ్రీను, దండు నవీన్, బండారు శివ, నామాసు వెంకటేశ్వర్లు, సల్మాన్, సాయి, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ లో ముందస్తు హోలీ వేడుకలు



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ది స్కూల్ లలో ముందస్తు హోలీ పర్వదిన వేడుకలను సోమవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ చెడుపై మంచి గెలిచిన సందర్భంగా నిర్వహించుకుంటామని, ప్రతి ఒక్క విద్యార్థి హోలీ పండుగ వలె రంగుల మాయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ లు జ్యోతి, భవాని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

నర్సంపేట,మార్చి 2, ప్రభాతవార్త

గర్భిణీస్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిస్తారని సీడీపీవో మధురిమ అన్నారు.

సోమవారం పట్టణంలోని నర్సంపేట 4 అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ,బాలింత స్త్రీలకు స్థానిక కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్ కుమార్ శ్రీరామోజు రోజా రాణి, సీడీపీవో చేతుల మీదుగా పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లుల ఆరోగ్య అవసరాల కోసం అడ్డగట్ల బిక్షపతి కుటుంబం ఒక గొప్ప కార్యక్రమాన్ని తీసుకున్నారని వారి కుటుంబాన్ని అభినందించారు. వేసవికాలంలో పిల్లలను



జాగ్రత్తగా కాపాడుకోవాలని తల్లిదండ్రులకు సూచన చేశారు. ఏఎల్ఎంఎస్సీ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి మాట్లాడుతూ గర్భిణీ బాలింత స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం కోసం చేసిన ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, గౌసియా, ఆయా సునీత, గర్భిణీ బాలింత స్త్రీలు బూస మోనిక, గడ్డం నవనీత, తాళ్లపల్లి లావణ్య, ఆకులపల్లి శ్వేత, పుట్టపాక శ్రావణి, సిద్రా ముజాహిద్, ప్రియాంక,ఆయేషా ఈరం, ఆఫీజ, బల్ల అనూష, జాటోతు మోనిక, బత్తుల రేణుక, బానోతు మానస, పెనుపర్ల హెబ్సిబా, సమ్రీన్, పూజారి దివ్య, అన్నపురెడ్డి హారిక తల్లులు పాల్గొన్నారు

## ప్రభాకర్ రెడ్డికి పలువురి పరామర్శ



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ పీజీ కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకరరెడ్డిని నర్సంపేట ప్రైవేట్ కళాశాలల యాజమాన్య మిత్రులు సోమవారం పరామర్శించారు. శనివారం సాయంత్రం వారి ఇంటిపై కిరాయి గుండాలు ఆసుపత్రి యాజమాన్యం చేసిన దాడిని కళాశాల యాజమాన్యం తీవ్రంగా ఖండించింది .దీనికి సంబంధించిన బాధ్యులపై చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో ఆచార్య కళాశాల యాజమాన్యం జీజుల సాగర్,బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు, మాతృశ్రీ కళాశాల అనిల్, యాకుబ్, తిరుపతి, గడ్డం శ్రీనివాస్, సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్ పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన చైర్మన్

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, శ్రీరామోజు రోజా రాణి, పొన్నాల మనిషా ప్రకాష్, ఏఈ నీలం విజయ్ భాస్కర్, లైన్ ఇన్స్పెక్టర్ మేడి రాధిక, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, లైన్ మెన్ బేరి రాజు, అసిస్టెంట్ లైన్ మెన్ కోట రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనె నర్సయ్య, కొర్ర రాహుల్, స్వామిశెట్టి శేఖర్, కాట అఖిల్, భూక్య గణేష్, చీకటి శివమణి,



తదితరులు పాల్గొన్నారు.

## రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎంఎస్సి కమిటీ



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

సర్వాపురం 2 అంగన్వాడి సెంటర్ లో ఏఎల్ఎంఎస్సి కమిటీ సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ మనీషా, స్కూలు హెడ్మాస్టర్ రజిత, ఏఎన్ఎం శ్యామల, అంగన్వాడీ టీచర్ శిరీష, సునీత, కమిటీ వివో అధ్యక్షురాలు సంగేపు విజయ, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కమిటీలో కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడీ భవనం కోసం నా వంతు కృషి చేస్తానన్నారు.

# కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయంను సందర్శించిన తనిఖీ బృందం

నల్లబెల్లి, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని కెజిబివి కళాశాలను జిల్లా ప్యానెల్ ఇన్ స్పెక్టన్‌లో భాగంగా సోమవారం నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి టీం 2 బృందం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో ఉపాధ్యాయినిల బోధనను పరిశీలించారు. ఇంటర్,పదవ తరగతి పరీక్షలు కు హాజరయ్యే విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ వహించి, ఉత్తమ ఫలితాలను సాధించడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని సూచించారు.. లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, కంటిన్యూ కాంప్రహెన్సివ్ ప్రోగ్రామ్ అమలు తీరును రోజువారీ రిజిస్టర్‌లను, వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ బృందం లో కే.ఆనంద మోహన్ రావు, టి.శ్రీనివాస రావు, ఆర్.రామసంతోష్, డా భాస్కర్, మంద రాజు, చక్రవర్తుల నాగార్జున




రావు, చిట్టిబోతుల సంపత్, కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఏ సునిత, కళాశాల పీజీ, సీఆర్‌టీ బృందం పాల్గొన్నారు.

# ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి

**బిట్స్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

భూపాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మూసి వేసిన పాఠశాలకు అనుమతులు ఇచ్చిన చిట్యాల ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొతుకు ప్రవీణ్ కుమార్ ప్రజావాణిలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. బిట్స్ పాఠశాల యాజమాన్యం ఇంకో బ్రాంచ్ కోసం పది సంవత్సరాల నుండి మూసివేసిన శాంతినికేతన్ పాఠశాలకు అనుమతులు తీసుకొని జిల్లా ప్రజలను, అధికారులను మోసం చేశారని తెలిపారు. చిట్యాల ఎంఈఓ భూపాలపల్లికి మండల ఎంఈఓ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న క్రమంలో బిట్స్ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కై అవినీతికి పాల్పడి నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలకు గుర్తింపు ఇచ్చారని తెలిపారు. వెంటనే ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని, శాంతినికేతన్ పాఠశాల పర్మిషన్ తీసుకొని బిట్స్ పాఠశాల అని చెప్పి విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేసి పాఠశాల నడుపుతున్నారని వెంటనే ఆ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పలుసార్లు జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. బిట్స్ యాజమాన్యం శాంతినికేతన్ పాఠశాల పేరు మీద పర్మిషన్ తీసుకొని ఆ పాఠశాల పేరు మీద కాకుండా బిట్స్ పాఠశాల బోర్డు పెట్టి విద్యార్థులకు టై బెల్ట్, యూనిఫామ్, స్టడీ సర్టిఫికెట్ ఫీజు రిసిప్ట్ మీద కూడా బిట్స్ పాఠశాల అని తప్పుడు పేరు రాసి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు స్టడీ సర్టిఫికెట్ కావాలంటే ఏ పాఠశాల పేరు మీద ఇస్తున్నారు, తెలవక ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు. కావున ఎంఈఓ, బిట్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, రాజుల శివకుమార్, పవన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీపాదరావు 89 వ జయంతి వేడుకలు

టేకుమట్ల మార్చి 2 ప్రభాతవార్త



టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటగిరి సతీష్ గౌడ్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడని కొనియాడారు. మంథని నియోజకవర్గం నుండి పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఎన్నో సేవలందించారు. శాసనసభ స్పీకర్ బాధ్యతలు బాధ్యతలు చేపట్టినారన్నారు. యువత అయిన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, నాయకులు సంగి రవి, గునిగంటి మహేందర్, సర్పంచులు నాంపల్లి వీరేశం, పొన్నం సాంబయ్య, మండల నాయకులు వంగ నరేష్, అల్లం ఓదెల్, కౌడగాని అనిల్, నూనేటి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి అనిల్, నాయకులు మారం శ్రీకాంత్, పెసర్ విగ్నేష్, కేతిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా నాగరాజు

చిట్యాల, మార్చి 2 ప్రభాతవార్త :



మండలంలోని నవాబుపేట గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా తీగల నాగరాజును నియమించినట్లు మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలో యూత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారం నవాబుపేట యూత్ అధ్యక్షుడిగా తీగల నాగరాజును ఏకగ్రీవంగా నియమించినట్లు చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు ఎలకొండ చిరంజీవి, గోల్కొండ నాగరాజు, దూడపాక సురేష్, కట్ల మహేష్, కంచు శ్రీకాంత్, కంచర్ల రాంబాబు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై చైర్మన్ ప్రత్యేక దృష్టి

భూపాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త



పదవి చేపట్టగానే పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పనులు చేపట్టుటకు శ్రీకారం చుట్టారు భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య. గత నెలలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో భూపాలపల్లి పట్టణంలో ఘన విజయం సాధించి చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం సోమవారం పరిశుద్ధ పనులపై దృష్టి సారించారు. భూపాలపల్లి పట్టణ పరిధిలో 30 వార్డులు ఉండగా పరిశుద్ధ పనులు సరిగా జరగడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో స్పందించిన చైర్మన్ బుర్ర కొమురయ్య సోమవారం ఉదయం ప్రత్యక్షంగా పలు కాలనీలో పర్యటించి పన్నుల స్థితిగతులను పరిశీలన చేయడం జరిగింది. కేవలం ఇద్దరి వ్యక్తుల ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టడం ద్వారా పారిశుద్ధ పనులు సమగ్రంగా జరగడంలేదని గుర్తించారు. వాస్తవానికి భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టే కార్మికులు తక్కువగా ఉండడం వలన ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు. దీంతో ఈ నెల 9న జరిగే మొట్టమొదటి పాలక వర్గ సమావేశంలో ప్రధాన ఏజెంట్గా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా పారిశుద్ధ పనులను సమాజంగా చేపడతామని ఈ సందర్భంగా చైర్మన్ బుర్ర కొమురయ్య తెలిపారు.

## కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**కళాకారుల సమస్యలను పరిష్కరించాలి**

భూపాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త



జిల్లాలో వివిధ రంగాలకు చెందిన కళాకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వమే కళాకారులను ఆదుకోవాలని కోరుతూ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా ఐడిఓసి కార్యాల యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, కళాకారులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మోట పలుకుల కోరారు. కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, 50 సంవత్సరాలు పైబడిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను ఆటపాట రూపంలో ముందుకు తీసుకెళుతున్న కళాకారులకు ఆదరణ కరువుతుందని, వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు. క్రీడా రంగంలో కోట ఉన్నట్టుగా కళాకారులకు కూడా ఉద్యోగాల్లో సాంస్కృత కోటలో అవకాశాలు ఇవ్వాలని, సాంస్కృతిక రంగంలోని వివిధ కళా ప్రదర్శన నాటక జానపద సాంప్రదాయ వృత్తి సంయుక్తంగా గిరిజన వీధి కళాకారులను ఆదుకోవాలని, సాంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా ప్రభుత్వం 1000 కోట్ల బడ్జెట్ ను కేటాయించి కళాకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కన్వీనింగ్ బాడీ సభ్యులు తాళ్ల పోషం, పిడుగు సారయ్య, అడిచర్ల శ్రీనివాస్, బండి మురళి, జడల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ బదిలీని నిలిపివేయాలి

**గ్రీవెన్స్ లో గాంధీ వివో సంఘాల వినతి**

చిట్యాల, మార్చి 2 ప్రభాతవార్త :

ఐకెపి కార్యాలయంలో పనిచేసే సీసీల బదిలీలను నిలిపివేయాలని కోరుతూ మండల కేంద్రంలోని గాంధీ వివో సంఘం మహిళలు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన గ్రీవెన్స్ లో డిఆర్డిఓ పిడి కి వినతి పత్రం అందజేశారు. సకాలంలో రుణాలు మంజూరు చేయడంలో సీసీ కీలక పాత్ర వహిస్తున్నట్లు, కొంతమంది వివో ఎ లా మూలంగా సకాలంలో రుణాలు వండడం లేదని కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు . వినతి పత్రం ఇచ్చిన వారిలో మహిళా సంఘాల సభ్యులు వేల్పుల పూలమ్మ, బండ కవిత, గుర్రపు కవిత, సమ్మక్క, గురుకుంట్ల కవిత, మైదం సరోజన, సరికొమ్ముల అంజలి, గుర్రపు వనిత, సిలువేరు సమ్మక్క, గుర్రపు పోచమ్మ, మైదం సంధ్య తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో శ్రీపాధరావు జయంతి వేడుకలు

భూపాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ కు ఘన సన్మానం

భూపాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కౌన్సిలర్లు మాకోటి శ్వేతా ప్రభాకర్ బడితల స్వామి లను శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సామల శ్రీనివాస్, బత్తుల శంకర్, క్యాతం మహేందర్, క్యాతం వెంకటేశ్వర్లు కుసుమ రమేష్ బాబు, క్యాతం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో బారులుతీరిన పిర్యాదుదారులు

**-నూతన కలెక్టర్ రాకతో తమకు న్యాయం జరుగుతుందని విశ్వాసం**

**-ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టరెట్‌లో సోమవారం నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ మొదటిసారిగా పాల్గొంటున్న ప్రజావాణిలో పిర్యాదుదారులు బారులుతీరారు. గత కలెక్టర్ ఉన్న సమయంలో ప్రజావాణిలో అనేకసార్లు పిర్యాదులు ఇచ్చిన పరిష్కారానికి నోచుకోకపోవడంతో నమ్మకం కోల్పోయిన ప్రజలు జిల్లాకు నూతన కలెక్టర్ రావడంతో



పెద్దసంఖ్యలో పిర్యాదుదారులు పాల్గొని తమ పిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. మొత్తం ధరఖాస్తులు 107రాగా వాటి పరిష్కార నిమిత్తం సంబందిత శాఖల అధికారులకు అందజేశారు. కాగా మహబూబాబాద్‌కు చెందిన ఆరెంపుల వీరమ్మ తన భర్త, కుమారుడు గతంలో చనిపోవడంతో తన కోడలు ఇంటి నుండి బయటకు గెంటేసిందని దిక్కుతోచని స్థితిలో సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం స్థానిక ఆర్డివోను ఆశ్రయించగా వారు కోడలు ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించి ఆరెంపుల వీరమ్మకు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. అట్టి ఆదేశాలను అధికారులు బేఖాతర్ చేస్తూ ఇల్లును ఖాళీ చేయించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. న్యాయం జరుగకపోవడంతో గత కలెక్టర్‌ను ఆశ్రయించగా ధరఖాస్తు తీసుకొని పరిష్కారం చేయకపోవడంతో వృద్దాప్యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఎన్ని పిర్యాదులు అందజేసిన తనకు న్యాయం జరుగలేదని వాపోయారు. ఇటీవల జిల్లాకు నూతన కలెక్టర్ రావడంతో తన సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మరల సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలసి పిర్యాదును అందజేసినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆరెంపుల వీరమ్మ హర్షం వ్యక్తం చేశారు.

## ఆహ్లాదకరంగా ముగిసిన శ్రీచైతన్య వార్షిక క్రీడా మహోత్సవం

**మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త:**



శ్రీచైతన్య పాఠశాలలో వార్షిక క్రీడామహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ మదార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ క్రీడాకారుడు వీరభద్రేష్ హాజరై స్పోర్ట్స్‌డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఆటలు అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్ మాధుర్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలగం సినిమా ఫేమ్ రాజు, వైస్‌ప్రిన్సిపల్ తబస్సుమ్ అప్షన్, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షహనాజ్, పీఈటిలు యాకయ్య, రాకేష్, ప్రియాంక, సరిత, స్వాతి, ప్రత్యూష, మమత, దివ్య, నిఖత్, తరుణ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని కలసిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త:**

తెలంగాణలోని వికారాబాద్‌లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల్లో భాగంగా సోమవారం చివరి రోజు హాజరైన కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహులగాంధీని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమ, మాజీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట యూత్‌కాంగ్రెస్ నాయకులు అయ్యప్పరెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు రితిక్ సిద్దార్ద్, భువన్ సిద్దార్ద్‌లు ఉన్నారు.




## సురక్షితంగా హోళీ వేడుకలు జరుపుకోవాలి

**-జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్**

**మహబూబాబాద్ క్రైమ్,మార్చి2,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ ప్రజలు సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా హోళీ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్ప డాక్టర్ శబరీష్ ప్రజలను సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పండుగల వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు, ప్రజా ప్రదేశాలలో ఎలాంటి అసౌకర్యం కలిగించకూడదన్నారు. చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. యువత వేగంగా వాహనాలు నడుపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈత రానివారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద వాతావరణంలో హోళీ పండుగను సురక్షితంగా జరుపుకొని పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జగ్గుతండ సర్పంచ్

**బయ్యారం,మార్చి2,ప్రభాతవార్త:**

బయ్యారం మండలం జగ్గుతండాలోని బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ సోమవారం సందర్శించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని, తల్లీపిల్లల ఆరోగ్య సూచికలను అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపిల్లల క్షేమం కోసం మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మక్కల దుర్గారావు, ఏఎన్ఎం సమ్మక్క, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, పిల్లలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**బయ్యారం,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సాధన కమిటీ జెఎసి చైర్మన్ బానోత్ చందర్‌నాయక్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ స్నేహశభరీష్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గార్ల, బయ్యారం, గంగారం, కొత్తగూడ మండలాలను కలుపుతూ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని 2026-28 మద్యలో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో బయ్యారాన్ని ప్రత్యేకంగా గుర్తించి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్ర,తెలంగాణ విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ఏర్పాటు ప్రక్రియను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కకు పెట్టాయని, కనీసం ఇప్పుడైనా బయ్యారాన్ని గుర్తించి నియోజకవర్గంగా చేయాలని డిమాండ్ చేశారు. కన్వీనర్ వర్స ప్రకాష్‌దొర, నాయకులు కొమిరె సాకీ, తమ్మిశెట్టి రాందాస్, భూక్య రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ సుప్రీం ఖమేని హత్య బాధాకరం

**గార్ల,మార్చి2,ప్రభాతవార్త:**




ఇరాన్ సుప్రీం ఖమేనిపై అమెరికా ఇజ్రాయిల్ దాడులు చేసి హత్య చేయడాన్ని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి మహబూబాబాద్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండారు ఐలయ్య తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానిక చాపల మార్కెట్ సెంటర్‌లో అమెరికా, ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమేనిని దుర్మార్గంగా హత్యచేయడం ద్వారా అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘించారని మండిపడ్డారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడిని దేశ ప్రజలు ఖండిస్తుంటే దేశ ప్రధాని మోడీ మాత్రం మీనమేషాలు లెక్కబెడుతూ మౌనవ్రతం వహిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణ, యాకన్న, సక్కు, రవి, మనోహర్, సోమక్క, మురళి, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా అర్చరీలో సముద్రాల అఖిల్‌కు స్వర్ణం

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి2,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాకు చెందిన వర్ధమాన అర్చర్ సముద్రాల అఖిల్ పుదుచ్చేరి వేధికగా గత నెల 27 నుండి మార్చి 1వరకు జరిగిన ఖేలో ఇండియా సీనియర్ సౌత్‌జోన్ నేసనల్ అర్చరీ చాంపియన్ షిప్-2026 క్రీడల్లో అఖిల్ అద్భుత ప్రతిభ కనబర్చి బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటికే 2024లో చాంపియన్‌షిప్‌ను గెల్చుకున్న అఖిల్ రెండోవసారి కూడా గెల్చుకోవడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఓలేటి జ్యోతి ప్రత్యేకంగా అభినందించారు. అఖిల్ సాదించిన ఈ గెలుపు జిల్లాలోని తోటి క్రీడాకారులకు ఎంతో స్పూర్తినిస్తుందని పెర్కొన్నారు.

## పాఠశాలకు వ్యాన్ బహుకరణ

**నెల్లికుదురు,మార్చి 2,ప్రభాతవార్త**

మండలంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల పార్వతమ్మగూడెంకు లైబ్రేరియన్ శ్రీ భూక్యా వెంకన్న బహుకరణ చేసినట్లు పాఠశాల మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఏ. రామదాస్ తెలిపారు. ఈ మేరకు వ్యాన్ ను



సోమవారం ప్రధానోపాధ్యాయులు హెచ్చు నరేందర్ తోపాటు ఉపాధ్యాలు,విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విలేకరులతో మాట్లాడుతూ...పాఠశాలకు మారుమూల ప్రాంతాల నుండి పాఠశాలకు రాకపోకలలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సౌకర్యార్థం మండల తమ పాఠశాలకు విద్యార్థుల కోసం వాహనం (వాన్) అందచేశాన్నారు. విద్యార్థుల సౌకర్యంకోసం వాహనాన్ని అందించిన లైబ్రేరియన్ శ్రీ భూక్యా వెంకన్న గారు దాతృత్వంగా కలకాలం గుర్తుంటుందన్నారు. వాహనం అందుబాటులోకి రావడంతో దూర ప్రాంతాల విద్యార్థులు సమయానికి పాఠశాలకు హాజరవుతూ, విద్యను నిరంతరంగా కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ముఖ్యంగా మారుమూల గ్రామాల విద్యార్థుల చదువుకు ఇది ఒక ప్రోత్సాహకరమైన అడుగుగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు ప్రవీణ్ నాయక్, వెంకటరత్నం, శ్రీ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి....

**తొర్రూరు మార్చి 02 ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, 7వ వార్డు కౌన్సిలర్ మాడుగుల భవాని లత లు అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం



డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... .తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. తండ్రి బాటలో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడని తెలిపారు. రాజకీయాలకు వన్నె తీసుకువచ్చాడని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఓలేటి లచ్చన్న, గోశాల కన్వీనర్ కర్ర అశోక్ రెడ్డి, సిపిఐ నాయకులు గూడేలి ఎల్లయ్య, స్థానికులు మాడుగుల పుల్లమ్మ,రామగిరి భాస్కరాచారి, ముత్యం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందు ఉండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :**

"నేటి భారతీయ యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందుండాలి" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పేర్కొన్నారు. జిల్లా స్థాయి "వికసిత్ భారత్ యువ పార్లమెంట్" పోటీలు కేయూ ఇంజనీరింగ్ కాలేజ్ విశ్వవిద్యాలయ కామర్స్ కాలేజీ సెమినార్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.




రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ యువతలో కనిపిస్తున్న చైతన్యం, ప్రజాస్వామ్య ప్రక్రియల పట్ల వారి అవగాహన ప్రశంసనీయమని తెలిపారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత వారిదేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200మంది హాజరుకాగా, అందులో 68మంది విద్యార్థులు పోటీల్లో విజయవంతంగా పాల్గొన్నారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎం. ఇస్తారి మాట్లాడుతూ, భారత అభివృద్ధి సాధనలో యువత ఐక్యంగా కృషి చేయాలని అని అన్నారు. మై భారత్ ఉప సంచాలకుడు అన్వేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత చురుకైన భాగస్వామ్యానికి ఇది ఉత్తమ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు విశ్వవిద్యాలయంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్తో పాటు కన్వీనర్లు డాక్టర్ డి.శైలజ, డాక్టర్.ఎం.సౌజన్య పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-III ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏడురోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనిట్-III ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. శ్రీదేవి సమన్వయ బాధ్యతలు చేపట్టారు. ఆరోగ్య శిబిరాన్ని సమయనగర్ కార్పొరేటర్ సోదా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలో ఆరోగ్య అవగాహన అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని అన్నారు. శిబిరంలో అపోలో ఆసుపత్రికి చెందిన ఫిజిషియన్ డాక్టర్ అవినాష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ సహకారంతో పాటు సిస్టర్స్ రోగులకు అవసరమైన సూచనలు అందించారు. రక్తపోటు, షుగర్ పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రాథమిక మందులు పంపిణీ చేశారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. కాలేజీ విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా వ్యవహరించి శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. శ్రీదేవి తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.







## పశువుల బోనుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్

**ఇనుగుర్తి, మార్చి 2, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్నముప్పారం గ్రామంలోని పశువైద్యశాలలో పశువులకు చికిత్స చేయడానికి ఉపయోగించే బోను (ట్రీట్మెంట్ క్రేట్) గత కొంతకాలంగా పాడైపోయి నిరుపయోగంగా మారింది. దీనివల్ల పశువులకు



ఇంజక్షన్లు ఇవ్వాలన్నా, ఇతర చికిత్సలు చేయాలన్నా పశువైద్యులకు, రైతుల కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను స్థానిక గోపాలమిత్ర పశువైద్యులు పాశం యాకాంబ్రం గ్రామ సర్పంచ్ రాయిలి భవాని శేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. బోను రిపేర్ లేకపోవడం వల్ల వైద్యం అందించడంలో జరుగుతున్న ఆలస్యాన్ని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్, పశువుల ఆరోగ్యం మరియు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తన సొంత చొరవతో వెంటనే బోనుకు మరమ్మతులు చేయించారు. సకాలంలో స్పందించి బోనును బాగు చేయించినందుకు గోపాలమిత్ర సిబ్బంది మరియు రైతులు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నర్ర వీరన్న, కాలేరు సత్తయ్య, పలువురు రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేయూ పురుషుల బాక్సింగ్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడాకా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.

**– కేయూ పురుషుల బెస్ట్ ఫిజిక్ జట్టు ఎంపిక..:**

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా బెస్ట్ పురుషుల ఫిజిక్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర యూనివర్సిటీలో జరిగే పోటీలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వై.వెంకయ్య తెలిపారు



## విజ్ఞాన్ హై స్కూల్‌లో ఘనంగా "ముందస్తు హోలీ" వేడుకలు

**ఇనుగుర్తి, మార్చి 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ ఆవరణలో సోమవారం నాడు హోలీ సంబరాలు ముందస్తుగా మిన్నంటాయి. వసంత రుతువు ఆగమనానికి చిహ్నంగా జరుపుకునే ఈ రంగుల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి మాట్లాడుతూ, హోలీ పండుగ విశిష్టతను



విద్యార్థులకు వివరిస్తూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, ఐకమత్యాన్ని చాటిచెప్పే పండుగ హోలీ అన్నారు. పండుగకు ముందు రోజు ఖిహోళికా దహనంఖి నిర్వహించడం వెనుక ఉన్న పురాణ నేపథ్యాన్ని ఆమె గుర్తుచేశారు. రంగులు చల్లుకోవడం ద్వారా మనస్పర్థలు వీడి, అందరూ స్నేహభావంతో మెలగాలని ఆమె ఆకాంక్షి ంచారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్రమోహన్, తోట అనిత, బొళ్ళ సుజాత, పింగిలి రమాదేవి, కారంపూరి అనూష, ఉడుత శ్వేత, కదిర రమ్యలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.




# ప్రమాదకర కార్నర్‌పై పట్టింపేది?!

## డివైడర్ లేదు..సూచిక బోర్డులు లేవు

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

ఎటు వెళ్లే వాహనాలు అటు భద్రంగా వెళ్లే విధంగా అక్కడ డివైడర్ లేదు. కనీసం వాహనదారులను అప్రమత్తం చేసే విధంగా సూచిక బోర్డులు లేవు. మూడు ప్రధాన రహదారులకు కూడలిగా ఉన్న ప్రాంతంలో ప్రమాదం పొంచి ఉన్నా ఎవరికీ పట్టింపు లేదు. చుట్టూ దుకాణాలు, జనం రద్దీ ఉన్న చోట ఇలా ప్రమాదకారకంగా ఉన్న మూలమలుపు వద్ద యేళ్ల తరబడిగా కనీస భద్రతా చర్యలు చేపట్టకపోవడం వెనక ఉన్న ఉదాసీనతకు ఎవరిని భాధ్యులను చేసి నిందించాలో తెలియక ప్రజలు మౌనంగా నిట్టూరుస్తున్నారు. ఇది జాతీయ రహదారిపై గూడూరు బస్టాండ్ సెంటర్‌లోని మూలమలుపు వద్ద ఉన్న పరిస్థితి! అటు మహబూబాబాద్, ఇటు నర్సంపేట, మరోవైపు గూడూరు ప్రధాన మార్గాలకు కూడలిగా ఉన్న ఈ ప్రదేశం వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఈ కూడలికి అన్ని వైపులా అన్ని రకాల వ్యాపారాలు చేసుకునే వారు ఉన్నారు. పక్కనే ఆర్టీసి బస్టాండ్ ఉంది. నిత్యం పొద్దంతా జన సంచారంతో రద్దీగా ఉండే చోట ప్రమాకరంగా ఉన్న ఈ మూలమలుపు ఒకసారి నిషితంగా చూసే వారికి భయం కలిగిస్తుందనడంలో అనుమానం లేదు. మహబూబాబాద్-నర్సంపేట జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఐదేళ్ల క్రితం ఈ మార్గంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. దీనికి అనుగుణంగా ఈ మార్గంలో వెళ్లే వాహనాల రద్దీ కూడా బాగా పెరిగింది. కాగా గూడూరుకు ప్రధాన కూడలిగా ఉన్న బస్టాండ్ సెంటర్‌లో జాతీయ రహదారిపై ఉన్న మూలమలుపు వద్ద మూడు ప్రధాన దారులు కలుస్తాయి. ఇటు రెండు వైపుల నుండి వచ్చే వాహనాలతో పాటు అటు కేసముద్రం, నెక్కొండ పట్టణాలను కలుపుతూ గూడూరు పట్టణంలో నుండి ఉన్న ప్రధాన రహదారిపై నుండి వచ్చే వాహనాలు ప్రతి నిత్యం వందల సంఖ్యలో ఈ కూడలి (మూలమలుపు సెంటర్) నుండి వెళుతుంటాయి. ఈ కూడలి వద్ద ఎటు వాహనాలు అటు సునాయాసంగా వెళ్లే విధంగా మూడు వైపు డివైడర్లు లేదా మధ్యలో జంక్షన్ పాయింట్ ఏర్పాటు చేయడంలో ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కనీసం కార్నర్ పాయింట్‌ను సూచించే విధంగా సూచిక, హెచ్చరిక బోర్డులైనా ఏర్పాటు చేసిన పరిస్థితి లేదు. వేగంగా వెళ్లే వాహనాలు ఎప్పుడు ఎదురెదురుగా ఢీకొడతాయో తెలియని పరిస్థితిలో రోడ్డుకు ఇరువైపుల ఉన్నవారు భయంతో రోజులు గుడుపుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. గతంలో ఎన్‌హెచ్ వారి నిర్లక్ష్యం కారణంగా చోటు చేసుకున్న ప్రమాదాల్లో ప్రాణ నష్టం కూడా జరిగింది. ఆ తర్వాత ఈ కూడలి వద్ద కొన్ని మార్పులు చేర్పులు చేసినప్పటికీ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు మాత్రం ఇప్పటి వరకు చేపట్టలేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. 90 డిగ్రీలుగా ఉన్న కార్నర్ వద్ద కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం అధికారుల ఉదాసీనతకు పరాకాష్ట అని దుయ్యబడుతున్నారు. అయితే తరచుగా పోలీసులు వాహనాల తనిఖీలు కూడా ఇదే కూడలి వద్ద చేపట్టడం గమనార్హం! అయినా ప్రమాదం పొంచి ఉన్న ఈ మూలమలుపుపై ఎవరు ధృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం. ఇప్పటికైనా డేంజర్ కార్నర్‌తో ఉన్న ఈ కూడలి వద్ద వాహన ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసే దిశగా ధృష్టి సారించాలని పట్టణవాసులు కోరుతున్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

గూడూరులోని సనాతన శివాలయంలో సోమవారం పదహారవరోజు పండుగకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గత నెల 15న మహాశివరాత్రి సందర్భగా ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించిన నేపథ్యంలో దానికి అనుగుణంగా సోమవారం పదహారవరోజు పండుగ జరిపారు. శివుడికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజు ఈ వేడుక నిర్వహించడంతో శివభక్తులు ఆనందంగా ఈ తంతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నుండి ఆలయంలో పూజా కార్యక్రమాలు చేపట్టి ఉత్సవ మూర్తులకు, గర్భగుడిలోని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. కళ్యాణోత్సవ వేడుకల ప్రారంభం సందర్భంగా చేపట్టిన అంకురార్పణ క్రతువులో బుట్టల్లో నింపిన నవధాన్యాలు మొలకెత్తగా ఆ బుట్టలను (పంచపాలికలు) భక్తులు పట్టణ సమీపంలోని పాకాల వాగు వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి వాటిని ఆలయ అర్చకుల వేద మత్రోచ్చరణల మధ్య వాగులో నిమజ్జనం చేసారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అదేరోజు రాత్రి ఆలయంలో భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు.



## అంగన్వాడీ కేంద్రాలు సందర్శించిన సర్పంచ్

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

గూడూరు మేజర్ గ్రామపంచాయతి పరిధిలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలలో కొన్నింటిని సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ సోమవారం ఉపసర్పంచ్ చంటి స్వామితో కలిసి సందర్శించారు. గూడూరు ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న కేంద్రంతో పాటు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న మరో రెండు అంగన్వాడీ కేంద్రాలను కూడా వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్దిదారులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులతో మాట్లాడి అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లు సర్పంచ్, ఉపసర్పంచ్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, కాంగ్రెస్ నాయకుడు పేరాల సురేందర్ పాల్గొన్నారు.



## చిన్న పాఠశాలలో పెద్ద పండుగ

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

అది ఒక చిన్న కుగ్రామంలోని చిన్న గిరిజన ప్రాథమిక పాఠశాల. అన్ని పాఠశాలలకు తామేమీ తక్కువ కాదంటూ సోమవారం ఆ పాఠశాలలో కూడా స్వయం పరిపాలనదినోత్సవాన్ని నిర్వహించి గూడెం వాసులను ఆకట్టుకున్నారు. మండలంలోని మచ్చర్ల శివారు బేతంచెర్ల గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు తామే ఉపాధ్యాయులుగా తోటి పిల్లలకు తరగతులు బోధించారు. ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు హెచ్‌ఎం ముయ్యబోయిన వెంకన్న బహుమతులు అందజేసారు. అనంతరం విద్యార్థులు ముందస్తు హోళీ సంబురాలు జరుపుకున్నారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు చుట్టుపక్కల పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు కూడా ఈ వేడుకలో పాల్గొని విద్యార్థుల ఆనందంలో భాగస్వాములయ్యారు.




## మృతురాలి కుటుంబానికి క్లాస్‌మెట్స్ సాయం

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

పట్టణంలోని దేవాలయవీధికి చెందిన బైరబోయిన లక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆమె కూతురు సుహాసిని క్లాస్‌మేట్స్(2000-01 ఎస్ఎస్‌సి బ్యాచ్)




సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మి చిత్రపటం వద్ద పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తామంతా కూడా సేకరించిన రూ.53100ల మొత్తాన్ని తమ క్లాస్‌మెట్ సుహాసినికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎండి సులేమాన్, జి మల్లేష్, బి సురేందర్, ఎం మధుకర్, సిహెచ్ నరేష్, ఎం మల్లేష్, చాంద్‌పాషా, శివకృష్ణ, శ్రీను, రాజేష్, సుంరేందర్, సాయినిబేగం, సునీత, శారద, కవిత, సావిత్రి, జయసుధ, లలిత పాల్గొన్నారు.

## క్రికెటర్ కృష్ణవేణిని సన్మానించిన ఏంపిడిఓ వైష్ణవి

*గంగారం మార్చి 02,ప్రబతవార్త*

గంగారం మండల పరిధిలో తిరుమలగండి గ్రామానికి చెందిన గిరిజన యువతి తాటి కృష్ణవేణి,జాతీయ క్రికెటర్ గా సెలక్ట్ అయి జార్ఖండ్ లో



రంజీ లో పాల్గొని గ్రామానికి వచ్చిన తాటి కృష్ణవేణికి గంగారం ఎంపిడిఓ వైష్ణవి తిరుమలగండి గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం శాలువతో సన్మానించి, 7వేల రూ,నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో ,ఏపీఓ హరికృష్ణ,సర్పంచ్,తాటి కృష్ణారావు,కార్యదర్శి గోపిచంద్,ఉపాధ్యాయులు ఆనందరావు,లావణ్య తదితరులు పాల్గొన్నారు

## స్నేహానికి మరణం లేదు.. కష్టంలో వీడని తోడు

### అక్షరాలు నేర్చుకున్న చోట..ఆప్యాయతలు పంచుకున్నాం

*కొత్తగూడ మార్చి 02 ప్రభాత వార్త :*

మండలం సాదిరెడ్డిపల్లి గిరిజన ఉన్నత పాఠశాల మాకు కేవలం విద్యను మాత్రమే కాదు, జీవితాంతం తోడుండే స్నేహాన్ని ఇచ్చింది. మా మిత్రురాలు అనిత భర్త, గుజ్జ కమలాకర్ రావు (ఎంచగూడ) ఇటీవల రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులవ్వడం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. మిత్రురాలి కుటుంబం పడుతున్న బాధ చూసి తల్లడిల్లిన పదో తరగతి 20032004 బ్యాచ్ మిత్రులమంతా ఏకమయ్యాము. అనిత కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి, వారి కూతురి భవిష్యత్తు కోసం మా వంతుగా 40 వేలు.ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. డబ్బు ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేదు.. కానీ, నీ కుటుంబం ఒంటరిది కాదు, మేమంతా నీకు తోడున్నాం అని చెప్పే మా చిరు ప్రయత్నం ఇది అన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 65**

**దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనేది తప్పుడు ప్రచారం...!

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం**

**ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవం**

**మహాదేవపూర్ డిఈ రమేష్ బాబు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మహాదేవపూర్ డి ఈ రమేష్ బాబు ఆక్షేపించారు. ఎన్ డి ఎస్ ఏ సిఫార్సులు మరియు సి డబ్ల్యూ పీఆర్ఎస్ పరీక్షల సిఫార్సుల మేరకు సాగునీటి శాఖ ప్రతిష్టాత్మక సంస్థ అయిన సీడబ్ల్యూపీఆర్ఎస్, పుణేను సంప్రదించిందన్నారు. ఎన్డీఎస్ఏ సూచించిన అన్ని పరీక్షలు మరియు పరిశోధనలు నిర్వహించే పూర్తి బాధ్యతను సీడబ్ల్యూపీఆర్ఎస్కు అప్పగించారన్నారు. పరీక్షల ఫలితాల ఆధారంగా బ్యారేజ్ పునరుద్ధరణ చేపట్టాలని నిర్ణయించారని రమేష్ బాబు తెలిపారు. డీసిల్టేషన్ పనుల అవసరం, వివిధ పరీక్షలు నిర్వహించాలంటే బ్యారేజ్ ప్రాంతం పూర్తిగా ఇసుక మరియు నీరు లేకుండా స్వచ్ఛంగా ఉండాలని స్పష్టం చేసిందన్నారు. ప్రతి సంవత్సరం అన్నారం బ్యారేజ్ తక్షణ అప్స్ట్రీమ్ మరియు తక్షణ డౌన్స్ట్రీమ్ ప్రాంతాల్లో భారీగా ఇసుక పేరుకుపోతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుగానే ఇసుక తొలగింపు (డీసిల్టేషన్) ప్రతిపాదన చేయబడిందన్నారు. అధికారుల పర్యవేక్షణలో పనులు ఒప్పందం కుదుర్చుకున్న ఏజెన్సీలు సాగునీటి శాఖ మరియు టీజీఎండీసీ అధికారుల పర్యవేక్షణలోనే అన్నారం బ్యారేజ్కు తక్షణ అప్స్ట్రీమ్, తక్షణ డౌన్స్ట్రీమ్ ప్రాంతాల్లో మరియు బ్యారేజ్ ఫ్లోర్పై కూడా ఇసుక తొలగింపు పనులు నిర్వహిస్తున్నాయన్నారు. బ్యారేజ్ నిర్మాణంపై అవసరమైన పరీక్షలు చేయాలంటే నిర్మాణ ప్రాంతం ఇసుక మరియు నీరు లేకుండా ఉండటం తప్పనిసరి అని తెలిపారు. వెనుక భాగంలో గ్రిడ్ మార్కింగ్బ్యారేజ్లోని వెంట్ భాగంలో ఇసుక తొలగింపు చేయకుండా గ్రిడ్ మార్కింగ్ చేయడం, విలువలు నమోదు చేయడం మరియు కొలతలు తీసుకోవడం సాధ్యం కాదన్నారు. అందువల్ల పరీక్షల నిర్వహణ కోసమే ఇసుకను తొలగిస్తున్నారన్నారు. ఈ ప్రక్రియలో బ్యారేజ్ నిర్మాణానికి ఎలాంటి నష్టం జరగడం లేదన్నారు. ప్రత్యేక సందర్భంగా డీసిల్టేషన్ ఇది పూర్తిగా పియర్స్ మరియు ఫ్లోర్ భాగాల పరీక్షల కోసమే చేపట్టిన ప్రత్యేక సందర్భం కాగా, నిర్మాణంపై ఉన్న ఇసుకను మాత్రమే తొలగిస్తున్నారన్నారు. అన్నారం బ్యారేజ్ వద్ద ఎలాంటి అక్రమ ఇసుక తవ్వకాలు జరగడం లేదన్నారు. అన్ని పనులు పూర్తిగా సాగునీటి శాఖ మరియు టీజీఎండీసీ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు స్పష్టం చేశారు.

## శుభానంద ముక్తీశ్వర స్వామి కళ్యాణం కమనీయం

**వైభవంగా 16 రోజుల పండుగ**

**అన్న ప్రసాద వితరణ చేసిన ఆలయ అధికారులు**

మహాదేవపూర్, మార్చి 2, ప్రభాతవార్త



కాళేశ్వరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి వారి కళ్యాణం కమనీయంగా జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాలు జరిగి 16 రోజులు పూర్తి అయిన సందర్భంగా దేవస్థానం అధికారులు 16 రోజుల పండుగను వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి పనింద్ర శర్మ, వేద పండితులు అర్చకులు వేద మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తులు శుభానంద ముక్తీశ్వర స్వామి వార్లకు కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

**అన్న ప్రసాద వితరణ...**



కళ్యాణ కార్యక్రమం అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, గ్రామస్తులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీపాదరావు జయంతి సందర్భంగా

# విద్యార్థులకు నోట్ బుక్స్ ప్లేట్లు పంపిణీ

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలలో దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతిని పురస్కరించుకుని స్కూల్ పిల్లలకు యువజన కాంగ్రెస్ నాయకుడు మండల రాహుల్ ఆధ్వర్యంలో బుక్స్ మెటీరియల్ మరియు ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



సర్పంచులు యువజన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్టీ సెల్ బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణకు యాక్షన్ ప్లాన్ డిఎంహెచ్ వో డాక్టర్ మధుసూదన్

భూపాలపల్లి రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి లో ప్రతి ఒక్కరూ ఆరోగ్య రక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ అన్నారు ..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులకు, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు, డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ మార్చి 4వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని 6 నుంచి 18 సంవత్సరాల పిల్లలందరికీ స్క్రీనింగ్ న్యూట్రిషన్, రక్తహీనత, పరిశుభ్రత, మానసిక రుగ్మతలను ,గుర్తించడం యోగ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ. దేవేందర్, ప్రోగ్రాం ఆపీసర్, ఉమాదేవి, పమోద్, సందీప్ , డాక్టర్స్, స్టాప్ పాల్గొన్నారు..

## సంస్కృతిలో విశిష్ట స్థానం హోలీ పండుగ

**జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు**

**తెలియజేసిన కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:



జిల్లా ప్రజలకు హులీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. రంగుల పండుగ హులీ ప్రతి ఇంటా ఆనందం, ఐక్యత, స్నేహభావాలను నింపాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హులీ పండుగ మన సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగిన పండుగ అని, చెడుపై మంచి విజయం సాధించిన సంకేతంగా ఈ పండుగను జరుపుకుంటామని అన్నారు. ప్రజలు పరస్పరం ప్రేమ, సౌహార్దంతో హులీ పండుగను జరుపుకోవాలని సూచించారు. పండుగ వేడుకల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే రంగులతో ఆడాలని సూచించారు. రసాయన పదార్థాలు కలిగిన రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులను వినియోగించాలని సూచించారు. హులీ ఆడిన తదుపరి చెరువులు, వాగులు, నదులలలో స్నానాలకు వెళ్లొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ హులీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## హోలీ పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



భూపాలపల్లి రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:

హోలీ పండుగను శాంతియుతంగా, సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలనీ హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. బైకులపై, కార్లలో గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం చేయరాదని సూచించారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రదేశాలు, ప్రాజెక్టులలో స్నానాలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షి స్తూ భూపాలపల్లి జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరఫున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

## అంకుషాపూర్‌లో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు సోమవారం అంకుసాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోదరి కల్పన దేవయ్య, ఉపసర్పంచ్ కర్కా ఉమశంకర్, మరియు పంచాయతీ కార్యదర్శి రాకేష్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఆయన ఆశయాలను స్మరించుకుంటూ ముందుకు సాగడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

## విద్యావేత్త మంజుల రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

మహాదేవపూర్, మార్చి 2, ప్రభాతవార్త



విద్యా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని రైసింగ్ స్టార్ హై స్కూల్ కరెస్పాండెంట్ మంజుల రెడ్డిని అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం వరించింది. తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించిన ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆమెకు డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో రిటైర్డ్ సివిల్ జడ్జి డాక్టర్ వెంకటేశన్, డాక్టర్ నిరోషా, యూనివర్సిటీ ఛాన్సెలర్ డాక్టర్ నాగరాజన్, మరియు డైరెక్టర్ ఆఫ్ లీగల్ అడ్వైజర్ బోర్డు వైస్ ఛాన్సెలర్ డాక్టర్ మణికండ రాజా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యా రంగంలో మంజుల రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడుతూ, అతిథుల చేతుల మీదుగా ఆమెకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. గతంలో కూడా మంజుల రెడ్డి విద్య మరియు సామాజిక రంగాల్లో చేసిన కృషికి అనేక అవార్డులు అందుకున్నారు. వాటిలో ముఖ్యంగా సావిత్రి బాయి పూలే అవార్డు,నంది అవార్డు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు వంటి ప్రశంసలు పొందారు.తాజాగా అంతర్జాతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించడం పట్ల మహాదేవపూర్ మండల ప్రజలు, తోటి విద్యావేత్తలు, మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మంజుల రెడ్డి పేర్కొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం లో మాజీ శాసన సభాపతి 89వ జయంతి వేడుకలు

పలిమెల,ఫిబ్రవరి02,ప్రభాత వార్త:

మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి దుద్దిల్ల శ్రీపాద రావు గారి 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ గారు మాట్లాడుతూ, శ్రీపాద రావు గారు ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. శాసనసభాపతిగా ఆయన నిష్పక్షపాత ధోరణి, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబాటు అందరికీ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆఫీస్ సిబ్బంది పాల్గొని శ్రీపాద రావు గారి సేవలను స్మరించుకున్నారు.

## సమస్యలకు నిలయంగా కేజీబీవీలు...!

### కేజీబీవీ సమస్యల సాధనకై ఛలో భూపాలపల్లి..

### కరపత్రం ఆవిష్కరించిన ఉపాధ్యాయుల బృందం...

మహాదేవపూర్, మార్చి 2, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండల కేంద్రంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు మడక మధు ఆధ్వర్యంలో, కేజీబీవీ వద్ద చలో భూపాలపల్లి కరపత్రం ఆవిష్కరించారు. మార్చి 4న ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు భూపాలపల్లి కలెక్టరేట్ సమీపంలో జరిగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు బి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..కేజీబీవీలు సమస్యలకు నిలియంగా మారాయని, ఆ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అధ్యాపకులు, ఇతర సిబ్బంది అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం అని చట్టం చేసిన ప్రభుత్వాలే చట్టాన్ని అమలుపరచడం లేదన్నారు. కేజీబీవీ, అదేవిధంగా గెస్ట్ టీచర్లకు టైం స్కేల్ అమలు చేయాలని, 28 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమస్యల పరిష్కారానికై పోరాటమే ఏకైక పరిష్కారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ సంఘాల కతీతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రభాకర్ రెడ్డి,రాజయ్య, శ్రీనివాస్, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, వీరేశం, ఆంజనేయులు, అనిత, సరితా దేవి, కళ్యాణి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు మాజీ స్పీకర్ శ్రీపాదరావు

### పీఎసిఎస్ ఆధ్వర్యంలో శ్రీపాదరావుకు ఘన నివాళులు

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త జయశంకర్



భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గారేపల్లి (కె) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి, దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటారం మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీపాదరావు ఈ ప్రాంత అభివృద్ధికి, ముఖ్యంగా రైతాంగ సంక్షేమానికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏఎంసీ డైరెక్టర్ రామగుండం శ్రీనివాస్ మాట్లాడుతూ.. సామాన్య సర్పంచ్ స్థాయి నుండి అసెంబ్లీ స్పీకర్ వరకు ఎదిగిన శ్రీపాదరావు గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గారేపల్లి (కె) పాక్స్ సీఈఓ ఎడ్ల సతీష్, సహకార సంఘం సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ ప్రియతమ నేతకు అంజలి ఘటించారు.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) కార్యాలయంలో సోమవారం స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీపాద రావు అజాతశత్రువు, ప్రజానాయకుడని తిర్మల సమ్మయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చీనాల బ్రహ్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రామగుండం శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి , నాయకులు కుమార్ యాదవ్, భూపెల్లి రాజు, బొడ్డు శేఖర్, కుమ్మరి అశోక్, గజ్జల కిషోర్, డొంగిరి రవి, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

### మిఠాయి పులిహోర పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మహాదేవపూర్, మార్చి 2, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా కాళేశ్వరం బస్టాండ్ కూడలి వద్ద శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన ఆదర్శ నాయకుడని కొనియాడారు, మంథని నియోజకవర్గం నుండి పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించారని అన్నారువారి ఆశయాలు, సిద్ధాంతాలు స్ఫూర్తిగా నిలిచి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షి ంచారు అనంతరం మిఠాయిలు పులిహోర పంపిణీ చేశారు. జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు, పులిహోర వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, మెంగాని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, కన్నెపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, గంధసిరి సత్యనారాయణ, గంధసిరి మధుసూదన్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బండెల సత్తెమ్మ, మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత, షేక్ షకీల్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, రేవెల్లి నాగరాజు లేతకరి రవి, షేక్ బాబా, పెండ్యాల సంతోష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిదినేపల్లిలో ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు

### విద్యార్థులకు పండ్ల పంపిణీ

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త

మంథని గడ్డ మరువలేని మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, అజాతశత్రువు స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు సోమవారం చిదినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. శ్రీపాదరావు గారు ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు బౌతు అరుణ, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.వీరితో పాటు గ్రామ పెద్దలు బాల్నే రాజయ్య, బోనాల సతీష్, బాల్నే ప్రకాష్, బాల్నే తిరుపతి, ముత్యాల రమేష్, మరియు యువజన విభాగం సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఐయిత రాజ్ గణేష్, బాసాని రాజు, మంతెన రాజశ్రీను, మురుకుట్ల నవీన్, లింగమల్ల నితీష్, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.



# సింగరేణి ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ జయంతి వేడుకలు

జయంతి భూపాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయం లో ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, 1935 మార్చి 2న జయశంకర్ జిల్లాలోని ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాదరావు గారు సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ ప్రజానాయకుడిగా ఎదిగారని తెలిపారు. సర్పంచ్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ప్రజల విశ్వాసంతో వరుసగా రెండుసార్లు ఎన్నికై నాయకత్వ లక్షణాలను చాటుకున్నారన్నారు . అనంతరం మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా, ఎల్ఎంబి బ్యాంకు ఛైర్మన్‌గా సేవలందించి నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యారు. 1983లో బారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున మంథని శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానంలో కీలక మైలురాయిని సాధించారు. అనంతరం మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, అన్ని పార్టీల మద్దతుతో శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి సభా నిర్వహణలో నిష్పక్షపాత ధోరణితో ప్రశంసలు అందుకున్నారు. స్పీకర్‌గా ఉన్నప్పటికీ తన రాష్ట్ర ప్రజలను ఎప్పుడూ మరిచిపోకుండా అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశారు. పదవులు మారినా ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. 1999 ఏప్రిల్ 13న నక్సల్స్ దాడిలో ఆయన మరణించినప్పటికీ, ఆయన సేవలు, అభివృద్ధి పట్ల అంకితభావం ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏరియా సింగరేణి అధికారులు కవీంద్ర, , ఎస్. జోతి, ఓసిల2 ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, పి.రాజేశ్వర్ , కృష్ణప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, పోషమల్లు గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్, ఇతర ఉన్నత ఆధికారులు, జియం కార్యలయం లోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఐదుగురు మిర్చి పంట దొంగలు అరెస్ట్

**టాటా ఏసీ, ద్విచక్ర వాహనం, 51 వెయ్యి నగదు స్వాధీనం**

రేగొండ మార్చి 02 ప్రభాతవార్త :

మిర్చి పంట దొంగిలించిన ఐదుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రేగొండ ఎస్సై రాజేష్ తెలిపారు. సోమవారం ఎస్సై రాజేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని రంగయ్యపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన టాటా ఏసీ, ఒక ద్విచక్ర వాహనంపై వచ్చిన ఐదుగురు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించినట్లు ఎస్సై పేర్కొన్నారు. రాత్రి వేళలో మిర్చి పంటను దొంగిలిస్తున్నట్లుగా విచారణ తేలినట్టు ఎస్సై తెలిపారు. చిట్యాల మండలానికి చెందిన అజ్మీర రాజేష్, సనావత్ రాజు, భూక్య చరణ్, నునావత్ తిరుపతి, భూక్య కళ్యాణ్ లు రేగొండ మండలంలోని గూడపల్లి, బాగిర్తి పేట, రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి శివారులో ఆరబోసిన మిర్చి పంటను దొంగిలించి అమ్ముకున్నట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న రూ. 51 వెయ్యి నగదు, టాటా ఏసీ, ద్విచక్ర వాహనం, నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఐదుగురు దొంగలను అరెస్టు చేసి రిమైండర్ తరలించినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. రైతులు రాత్రి వేళల్లో పంటలను కాపాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రాజేష్ విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర మంత్రి, ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి శ్రేణులు

రేగొండ మార్చి 02 ప్రభాతవార్త :



పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, మల్కాజ్గిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి మాజి జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సాని మురళీధర్ రావుని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళ వీరేందర్ గౌడ్ నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య, రేగొండ మండల బిజెపి శ్రేణులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులకు కేంద్రమంత్రి శాలువలతో సన్మానించారు. వారివెంట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి. తాటికంటి కిరణ్, బిజెపి రేగొండ మండల అధ్యక్షులు. బండి శ్రీనివాస్, భాగీర్తిపేట గ్రామ సర్పంచ్. పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్, మండల నాయకులు. సత్తెనపల్లి శ్రీధర్, ఆర్ జీ.తండా. ఉపసర్పంచ్ గుగులోతు మోహన, దుంపిల్లపల్లి గ్రామ వార్డు సభ్యులు. పెరబోయిన భాస్కర్, జున్నుతుల వరలక్ష్మి ్మ రాజు, బొయిని కోమల భద్రయ్య, బండి శారద కిరణ్, మాజీ వార్డు సభ్యులు మామిడిసెట్టి రమణ, బత్తినీ రమేష్, బాగిర్థిపేట వార్డు సభ్యులు. గుర్రం రజినీకాంత్, శ్రీపతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి కమిటీల ఎన్నిక

మొగుళ్లపల్లి, మార్చి 02 , ప్రభాత వార్త:



మండలంలోని రంగాపూర్ గ్రామంలోని 5వ అంగన్వాడి సెంటర్లలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, సర్పంచ్ రేసు మమతా, ఉపసర్పంచ్ అచ్చ శ్రీనివాస్ అద్వర్యంలో ఆరోగ్యలక్షి ్మ కమిటీ మెంబర్స్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఆరోగ్యలక్షి ్మ కమిటి ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు 03 నుండి 06 సంవత్సరాల పిల్లలకు భోజనం అందిచుట లక్ష ్యం గా ఈ ఆరోగ్య లక్షి ్మ కమిటీని జనవరి 15 2015 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. అప్పటినుండి అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య లక్షీ ్మ కమిటీని ఎన్నుకోవడం, ప్రతినెల మీటింగ్ నిర్వహించుకోవడం, ఐసిడిఎస్ సేవల గూర్చి చర్చించుకోవడం, ఆహార పదార్థాల పంపిణీ, మరియు తల్లిపాల ప్రాముఖ్యత, స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినడం ద్వారా అనేక రకాల పోషకాలు అందుతాయని సూపర్వైజర్ రజిత తెలిపారు. గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని పాలు, గుడ్డు తప్పనిసరిగా తినాలి. దీని ద్వారా కడుపులోనీ బేబీ పూర్తిగా శారీరకంగా, మానసిక ఎదుగుదల బాగుంటుందని ఆమె తెలిపారు. ఈ సమావేశం లో పంచాయతీ సెక్రటరీ తేజస్విని, అంగన్వాడీ టీచర్స్ ధనలక్షి ్మ, కృష్ణవేణి, అశ్విని, రాధ, ఆశా వర్కర్, అంగన్వాడి ఆయా గర్భిణీ మహిళలు, బాలింతలు, తల్లులు, వివో సభ్యులు, మహిళలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం కలగకుండా నేషన్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలి

**మొగుళ్లపల్లి సర్పంచ్ డిమాండ్**

మొగుళ్లపల్లి, మార్చి 02 , ప్రభాత వార్త:

మొగుళ్లపల్లి మీదుగా వెళుతున్న నేషనల్ హైవే (గ్రీన్ ఫీల్డ్ హైవే ) వలన గ్రామానికి గానీ, రైతులకు గానీ ఎలాంటి పంట నష్టం జరగకుండా తగిన చర్యలను తీసుకునేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ తహసిల్దార్ జాలీ సునీతా కి మెమోరండం సమర్పించారు. మొగుళ్లపల్లి గ్రామ సమీపంలో చలివాగు ఉన్నందున నేషనల్ హైవేతో వర్షాకాలంలో చలివాగు ఉధృతంగా ప్రవహించడం వలన ఆ నీటి ప్రవాహంతో రైతుల పంట పొలాలు మునిగిపోవడమే కాకుండా, గ్రామం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె లేఖలో తెలిపారు. ఎవరికి ఏ నష్టం కలగకుండా మోరీ పైపులతో కాకుండా, పిల్లర్ల సహాయంతో నీటి ప్రవాహం పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# మొగుళ్లపల్లి జెడ్పీహెచ్ యస్ స్కూల్‌లో హెల్త్ క్యాంప్

**విద్యార్థులకు ఉచిత మందుల పంపిణీ**

మొగుళ్లపల్లి, మార్చి 02 , ప్రభాత వార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో యస్ సి బాలుర, యస్ సి బాలికల హాస్టల్ విద్యార్థు లతోపాటు 50 మంది విద్యార్థినీ విద్యార్థులను పరీక్షి ంచి ప్రాబ్లం ఉన్నవారికి ఉచిత మందులు పంపిణి చేసారు. డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు పరిశుభ్రత పాటించాలని ,భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని ,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, బయట తిను బండరాలు తినకూడదని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ ,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ , అరుణ , ఏఎన్ఎం శ్రీలత ,ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

భూపాలపల్లి రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 08 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష ్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు...


# మొగుళ్లపల్లి జెడ్పీహెచ్ యస్ స్కూల్‌లో హెల్త్ క్యాంప్...

**విద్యార్థులకు ఉచిత మందుల పంపిణీ**

మొగుళ్లపల్లి, మార్చి 02 , ప్రభాత వార్త:

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో యస్ సి బాలుర, యస్ సి బాలికల హాస్టల్ విద్యార్థు లతోపాటు 50 మంది విద్యార్థినీ విద్యార్థులను పరీక్షి ంచి ప్రాబ్లం ఉన్నవారికి ఉచిత మందులు పంపిణి చేసారు. డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు పరిశుభ్రత పాటించాలని ,భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని ,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, బయట తిను బండరాలు తినకూడదని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ ,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ , అరుణ , ఏఎన్ఎం శ్రీలత ,ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

నేరేడుచర్లమార్చి 2 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం రోళ్లవారిగూడెంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినఉచిత కంటి వైద్య పరీక్షల శిభిరాన్ని ఆ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, గ్రామ సర్పంచ్ బానోతు విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైద్యురాలు బంగారు స్వాతి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ల అద్దాలను ఉచితంగా అందజేయడంతో పాటు శస్త్ర చికిత్సలు కూడా చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గంధం శావయ్య, కార్తీక్ రెడిడ, గిరిబాబు, ప్రభాకర్ రెడ్డి, శివారెడ్డి, నాగు, వైద్య, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఆలయ ట్రస్టు బోర్డుల్లో దళితులకు ప్రాతినిధ్యం కల్పించాలి

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ప్రముఖ దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో దళితులకు చైర్మన్ పదవులతో పాటు సభ్యులుగా అవకాశం కల్పించాలని భీమ్ ఆర్మీ డిమాండ్ చేసింది. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం,శ్రీ వారిజల వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల పాలక మండళ్లలో ఎస్సీ, ఎస్టి వర్గాలకు చైర్మన్ మరియు సభ్యులుగా ప్రాతినిధ్యం ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ, నార్కట్‌పల్లి పట్టణంలోని వివిధ దేవాలయాల్లో గత 3-4 దశాబ్దాలుగా ఒక్క దళితుడికీ చైర్మన్‌గా అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో ఒకటి రెండు దేవాలయాల్లో ధర్మకర్తలుగా ఒకరు లేదా ఇద్దరికి అవకాశం ఇచ్చినా, ప్రస్తుతం ఆ అవకాశమూ లేకుండా చేశారని తెలిపారు. దళితులపై ఇలాంటి వివక్ష కొనసాగించడం సరికాదని, సమాన హక్కులు కల్పిస్తూ ట్రస్టు బోర్డుల్లో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పాలంటే అన్ని వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# మా ఊరి జాతర"కథ, నిర్మాత జన్మదిన వేడుకల్లో హీరో సుమన్ తల్వార్...

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన"మా ఊరి జాతర"కథ,నిర్మాత పురం సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడలోనజరిగిన వేడుకలలో సినీ హీరో,నిర్మాత సుమన్ తల్వార్ ముఖ్య అతిధిగా విచ్చేసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి సంతోష్ కుమార్ మరియు ఆయన టీమ్ సభ్యులకు తినిపించారు.ఈ సందర్భంగా హీరో సుమన్ తల్వార్ మాట్లాడుతూ సంతోష్ కుమార్ పీవీసి బ్యానర్ లో వస్తున్నా చిత్రం "మా ఊరి జాతర"ఆగస్టు 22 న విడుదల సందర్భంగా సినిమా విజయవంతం కావాలని ఆశీస్సులు అందించారు.జన్మదిన వేడుకల్లో గ్రాఫిక్స్ వెంకన్న, ఫిల్మ్ మేకప్ డిజైనర్ సాయిభాను,విలన్ ఆర్టిస్టు కాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే అధికారులు, ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, మార్చ్ 02, ప్రభాతవార్త :



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. యాదయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. తరగతులను పర్యవేక్షించి పరిశీలించారు. అదేవిధంగా పలువురు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠశాల బాధ్యతలు నిర్వర్తించారు. తమ పిల్లలను చూసిన తల్లిదండ్రులు సంబురపడ్డారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లి భవాని, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జాల యాదగిరి, ఉపాధ్యాయులు ఆనంద్, సూర్యప్రకాశ్, నీరజ, చంద్రయ్య, అనీష్ ఫాతిమా సుల్తానా, నరసింహ, తయాబాస్ సుల్తానా, పెంటయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు పసర ఎస్. ఐ. తాజుద్దీన్

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల ప్రజలు ఎవ్వరికి ఏలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా ప్రశాంతంగా రంగుల పండగ హోలీని జరుపుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. సోమవారం ఎస్ ఐ తాజుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, మండల ప్రజానీకానికి రంగుల పండగ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందోత్సాహాల మధ్య ఎవరికి ఇబ్బంది తలెత్తకుండా రంగుల పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించడం ఈత రాకపోయినా కాలువలు చెరువుల్లో ఈతలకు వెళ్లడం ప్రమాదకరమని అన్నారు. శృతి మించి ఎవరైనా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చట్ట పరిధిలో లోబడి రంగుల పండుగను ఎంజాయ్ చేయాలని మరో మారు సూచించారు. అతిగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చివరగా మరో మారు రంగుల పండుగ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నా గుండె శ్వాస నువ్వే నాన్న" పాటకు ఘన ప్రోత్సాహం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02

నార్కెట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిళ్ళకంటి శ్రీకాంత్ గారు ఈరోజు"నా గుండె శ్వాస నువ్వే నాన్న" అనే భావోద్వేగభరితమైన పాటను ప్రమోట్ చేయడం ఎంతో ఆనందంగా ఉందని గీత రచయిత యాదగిరి తెలిపారు. సోమవారం శ్రీకాంత్ని శాల్వాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, రచయిత యాదగిరి తండ్రి ప్రేమను హృదయాన్ని హత్తుకునేలా అద్భుతంగా పదబంధాల్లో ఆవిష్కరించారని కొనియాడారు. ఈ పాట ప్రతి ఒక్కరి మనసును తాకే విధంగా రూపొందిందని, అందరూ తప్పక వినాలని కోరారు.ఈ పాటను సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి గారు మరియు శ్రీకాంత్ అధికారికంగా విడుదల చేయడం విశేషం. మధుర గీతాలు369 యూట్యూబ్ ఛానల్‌లో ఈ పాటను వీక్షించి, లైక్ చేసి, షేర్ చేసి, సబ్స్క్రైబ్ చేయాలని ఆయన అభిమానులకు విజ్ఞప్తి చేశారు.ఈ హృద్యమైన గీతం ప్రతి ఒక్కరినీ నాన్న ప్రేమను స్మరించుకునేలా చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 5వ బెటాలియన్‌లో శ్రీపాదరావు జయంతి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని చల్వాయి గ్రామంలో తెలంగాణ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో సోమవారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ఆదర్శాలు, విలువలు మరియు ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అధికారులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడని, ఆయన ఆశయాలను అందరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో బెటాలియన్‌కు చెందిన అదనపు కమాండెంట్ సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ ఐ లు స్వామి, శ్రీనివాసచారి, సాయిబాబు, వెంకటేశ్వర్లు, అధికారులు, జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని శ్రీ దుడిల్ల శ్రీపాదరావు కి ఘన నివాళులు అర్పించారు.

# దళిత మహాసభను విజయవంతం చేయండి..

మార్చి 18 న మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవం

.. ఎంహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నం గోపి



**వెంకటాపురం ప్రభాతవార్త** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి మార్చి 18 న ఆవిర్భావ దినోత్సవం హన్మకొండలో జరిగే దళిత మహాసభను విజయవంతం చేయాలని ఎంహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నం గోపి పిలుపునిచ్చారు.సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ అతిధి గృహ ఆవరణలో దళిత మహాసభ కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ లకు 20శాతం రిజర్వేషన్ పెంచి జనాభా దామాషా ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ను మూడు భాగాలుగా విభజించి తక్షణమే చైర్మన్ లను నియమించాలన్నారు. అంబేడ్కర్ అభయహస్తం పేరిట దళితులకు రూ.12లక్షల ఆర్థికసాయం ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.మార్చి 18న నిర్వహించే ఆవిర్భావ సభకు ములుగు జిల్లాలోని మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు వేల్పుల రామ్ కుమార్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి సంతోష్,ప్రధాన కార్యదర్శి మంద రాకేష్,నాయకులు వేల్పు నవీన్,వేల్పుల కిరణ్,ధృవకుమార,,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వీరంగం సృష్టిస్తున్న వానరాలు

. బెదిరిస్తున్న కోతి మూకలు .. భీటిల్లుతున్న ప్రజలు

(పరకాల ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం పరిధిలో వానరాలు వీరంగం సృష్టిస్తున్నాయి. గుంపులుగా వచ్చే కోతి మూకలు దాడి చేసేలా ముందుకొస్తూ బెదిరిస్తున్నాయని ప్రజలు భీతిల్లుతున్నారు. చొరబడే అవకాశం ఉంటే చాలు ఇల్లు పీకి పందిరేస్తున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా వానరాలు జనవాసాల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులను తిన్న కాడికి తిని మిగితావి నేలపాలు చేస్తూ నష్టపరిస్తున్నాయని జనం చెబుతున్నారు. కిరాణ షాపులు, పండ్ల కొట్లపై దాడులు చేస్తున్నాయని, అలాగే తినుబండారాలపై కూడా దాడులకు పాల్పడుతున్నాయని చెబుతున్నారు. మార్కెట్ నుంచి కూరగాయలు తీసుకువెళ్లే వారిని వెంబడించి సరుకులు లాక్కెలుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పురపాలకం ఏం చేస్తోంది?కోతులు విచ్చలవిడిగా సంచరిస్తూ జనాలకు పలు రకాలుగా నష్టం కలిగిస్తున్నా వానరాలను అరికట్టడంలో పురపాలక సంఘం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జనవాసాల్లో సంచరిస్తున్న వానరాలను పట్టుకుని అటు ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. చెవులు బయట ఉన్న ఏ జంతువు కరిచినా రెబీస్ వ్యాధిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో కుక్కకాటుకు గురైన రెబీస్ వ్యాధితో మృతి చెందినట్లు వార్తలు వెలువడుతున్నాయి. పరకాల ప్రాంతంలో వింత చర్మ వ్యాధికి గురైన కుక్కలు అనేకం సంచరిస్తున్నా పురపాలక సంఘం తీసుకున్న నియంత్రణ చర్యలు ఏమీ లేవని జనం ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వానరాలను, శునకాలను అరికట్టే చర్యలు తీసుకోవాలని పరకాల ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

పరకాల మార్చి 2 (ప్రభాత వార్త

)రైతులకు చెల్లించవలసిన రైతుబంధు నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెగూరి విజయపాల్ రెడ్డిఒక ప్రకటనలో కోరారు.దేశానికి అన్నం అందించే అన్నదాతలను ఆదుకోవాల్సి న ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. గత వానాకాలం పంటల సాగు సమయంలో రైతు బంధు విడుదల చేయలేదని,ఈ యాసంగిలోనూ ఇప్పటి వరకు విడుదల చేయక రైతులను నిలువునా మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని అమలుచేయడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పేరిట రైతులకు లేని పోనీ ఆంక్షలు కొర్రీలు పెట్టి కేవలం సగం మందికి మాత్రమే రుణమాఫీని వర్తింప చేశారని అన్నారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శిం చారు.లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



# మడికొండ డంప్ యార్డ్ ను తరలించాలి

మార్చి 2 , ప్రభాతవార్త,

సుబేదారి :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డంప్ యార్డ్ కు ప్రతిరోజు వరంగల్ నగరం లోని 66 డివిజన్ల నుండి 400 లక్షల టన్నులకు పైగా చెత్త వస్తుంది. ఆస్పత్రుల నుండి వాడి పారేసిన మందులు, పరికరాల వ్యర్థాలు, పరిశ్రమవర్థాలు, జంతు కళేబరాలు, చికెన్ వ్యర్థాలు, మటన్ వ్యర్థాలు ,వ్యాపార సంస్థల నుండి వచ్చే సింగిల్ యూస్ ప్లాస్టిక్ తరలిస్తున్నారు. డంపు యార్డ్ ఏర్పాటు చేసినప్పుడు దాని చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించి ఏ రోజు చెత్తను ఆ రోజే రీసైక్లింగ్ చేసి చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్ ఉత్పత్తి చేస్తామని దీనివల్ల చుట్టుపక్కల ప్రాంతాల మరియు గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ ప్రస్తుతం ఇక్కడ విరుద్ధంగా జరుగుతుంది. కొంతమంది దుండగులు డంపు యార్డ్ కు నిప్పు అంటించారు. దీనివలన మడికొండ తో పాటు డంపు యార్డ్ చుట్టుప్రక్కల ఉన్న 16 గ్రామాలు రావణ కాష్టాన్ని తలపిస్తున్నాయి. ప్లాస్టిక్ తో పాటు ,వ్యర్థాలు అంటుకోవడం వలన పొగ తీవ్రంగా వెలువడుతూ (వాయు కాలుష్యం) ప్రజలకు ఊపిరి ఆడడం లేదు. ప్రస్తుతం పరీక్షల సమయం విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి ఏర్పడి



మానసిక వేదనకు గురవుతున్నారు. వాయు కాలుష్యం మరియు నీటి కాలుష్యం తో ప్రజలు నిత్యం వేదనకు గురవుతున్నారు. గతంలో పొల్యూషన్ బోర్డ్ వారు ఇచ్చిన రిపోర్టుల ప్రకారం నీటి కాలుష్యం, వాయు కాలుష్యం జరుగుతుందని అధికారికంగా వెల్లడించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పేయ్ కి మడికొండ డంప్ యార్డ్ అడహక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టు స్వామి కృష్ణమూర్తి , కరుణాకర్ రెడ్డి, ప్రకాష్, లావణ్య, రాజు, నిఖిల్ విజయ్, రవీందర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

# భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందెల.విజయ్ కుమార్

కాజిపేట్ మార్చి02(ప్రభాతవార్త)



పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47 డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ శాంతినగర్ కు చెందిన వక్కల.వెంకటయ్య, ఉష,అనారోగ్యంతో,మరణించారని తెలుసుకొని వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమశించిన 47వ డివిజన్ కాంటెస్ట్‌కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్,వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులుమాచర్ల.శేఖర్,సదానందం,శీను, సమ్మయ్య,కాలనీ పెద్దలుభూపాల్ రెడ్డి,నవీ న్,రెడ్డి,వే ంక.రాజు,కక్కి .రాజు,ఏకాంబరం,కుమార్,శంకర్,రమేష్,శివరాం,సుమన్,రంజిత్,కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్షిప్ సాధించిన మేధా హై స్కూల్ విద్యార్థులు

కాజిపేట్ మార్చి02(ప్రభాత వార్త)



జాతీయ స్థాయి ఓపెన్‌కరాటే,ఛాంపియన్‌షిప్ 2026,నిర్వహించిన వారు ఫైటర్ షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా,కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఇండియా నిర్వహించిన పోటీలలో మేధా హై స్కూల్ కాజీపేట రహీమత్ నగర్ కు చెందిన,విద్యార్థులు 6 బంగారు పతకాలు, వెండి పతకాలు 2 పతకాలను సాధించారు.స్కూల్ కి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినందుకు ప్రిన్సిపల్ డైరెక్టర్, డాక్టర్, వి.మధుకర్ రెడ్డిఅభినందించారు.ఈ,కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్,ఎన్.భరత్ కుమార్, చేతుల మీదుగామాస్టర్స్,నర్మదా,విజయ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహ

ధర్మసాగర్, మార్చి 2 (ప్రభాతవార్త):



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మండలంలోని ధర్మసాగర్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తౌసండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, అభయ హాస్పిటల్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగల మురళి అధ్యక్షత వహించారు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ భార్గవి మాట్లాడుతూ బాలికలు వయస్సు రీత్యా శరీరంలో వచ్చే మార్పులపై సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రజస్వల ప్రక్రియ, శానిటరీ ప్యాడ్స్ వినియోగం, వాటి సక్రమ పారవేత, ఆరోగ్యకరమైన ఆహారం, పీరియడ్స్ సమయంలో తగినంత నీరు తాగడం వంటి అంశాలపై వివరించారు. అపోహలను విడిచిపెట్టి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, పెద్దలతో విశ్వసనీయంగా మాట్లాడాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, ప్రధాన కార్యదర్శి వైద్యం రాజగోపాల్, సభ్యులు గంజి నరహరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బి ఎన్ ఆర్ కె ఎస్ సర్వసభ్య సమావేశం

ధర్మసాగర్ మార్చి 2 (ప్రభాతవార్త )



:భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరుణపురం లో సోమవారం కార్మిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశనికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్మిక రత్నా మరియు శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామిలు విచ్చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరి నాలుగు కోడ్స్ విడుదల విషయం లో కార్మిక సంక్షేమానికి కొరకరాని కొయ్యగా మారిందని దేశ వ్యాప్తంగా పలు సంఘాలు ధర్నా లు భారత్ బంద్ కు పిలుపును ఇచ్చిన పలితం లేకుండా పోయిందని 1930 లో కార్మిక సంఘాల అనేక పోరాటాల ఫలితంగా ఎంతో మంది రక్తం చిందించి ఆత్మ బలిదానలు చేసిన కార్మికులు ఎంతో మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.1930 నుండి చేసిన చట్టాలను ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడినా చట్టాలను ఏ ప్రభుత్వం కూడా అట్టి చట్టాలను నిర్వీర్యం చేయలేదని కేంద్రం లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తుందని ఇప్పటికైన మనం అన్ని సంఘాలు కలిసి సంఘటితమై కేంద్ర ప్రభుత్వం ను గద్దె దించాలని అన్నారు.అన్ని గ్రామాల్లో సంఘాలు బలోపేతమై కేంద్ర ప్రభుత్వ వైఖరి ని ఖండించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బైరపాక సుధాకర్ స్థానిక నాయకులు కరుణపురం గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లెల జాన్, మైదం ఉపేందర్, కుతటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవ కమిటీ నియామకం

హసన్ పర్తి, మార్చి 2, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంతో వైభవంగా నిర్వహించబడు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతరను ఐదు రోజులపాటు నిర్వహించుటకు ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులను దేవదాయ శాఖ కమిషనర్ నియమించడం జరిగినది. స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఉత్సవ కమిటీని ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. హసన్ పర్తి, భీమారం గ్రామాల నుంచి ఈ కమిటీ సభ్యులను నియమించినట్లు వారు తెలిపారు. ఉత్సవ కమిటీలో భీమారం నుంచి మార్కరాజు, తోట శ్రీనివాస్, చింతల రమేష్, సంగటి సదానందం, సంఘాల సుమన్, గండే సందీప్. హసన్ పర్తి నుంచి పెద్దమ్మ జితేందర్, గోపరాజు కనక స్వామి, గరిగే రమ్యకృష్ణ, జన్ను సురేష్, వీసం రవీందర్ రెడ్డి, వి. రాజశేఖర్ లను నియమించినట్లు అధికారులు తెలిపారు. పైన నియమించబడిన ఉత్సవ కమిటీ సభ్యులు మార్చి 3 నుంచి 7వ తేదీ వరకు జరుగు శ్రీ ఎరగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో తమ సేవలను వినియోగిస్తారని వారు తెలిపారు.